ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 28, ఆగష్టు 2024    16 పేజీలు



## ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

రెవెన్యూ, హౌసింగ్ సమీక్షలో రాష్ట్ర మంత్రి తుమ్మల

16వ పేజీలో...

# ఖమ్మంలో.. హైటెన్షన్

**ప్రేక్షక పాత్ర వహించిన పోలీసులు**
**చట్ట ప్రకారం వ్యవహరిస్తే నిజమైన యజమానులు తేలేవారు**

**పేదలపై రౌడీ షీటర్లు, కబ్జాకోరుల దాడులు**

వివరాలు 2లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:
ఖమ్మంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. జేసీబీలు, డోజర్లతో భూకబ్జాకోరులు పేదల గుడిసెల కూల్చివేతకు ఖాకీల సమక్షంలోనే పూనుకున్నారు. ఈ ఘటన మంగళవారం జిల్లా కేంద్రమైన కలెక్టరేట్ సమీపంలో చోటుచేసుకుంది. తమ గుడిసెలు కూల్చి నిరాశ్రయులను చేస్తున్న రౌడీ మూకలకు అడ్డుకట్ట వేయటం లేదంటూ పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం కలెక్టరేట్ సమీపంలో వెలుగుమట్ల పంచాయతీ పరిధిలో భూదాన భూమి ఉంది. ఈ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఆ గుడిసెలో ఉన్న భూమి తమదేనని బీఆర్ఎస్‌లో ఉండి కబ్జాకోరుగా అవతారమెత్తిన ఓ దళారి రౌడీమూకలతో మూకుమ్మడిగా దాడి చేయించారు.





2వ పేజీలో...

# చెంతనే గోదావరి ఉన్నా.. తీరని చింత



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
చెంతనే గోదావరి నది ఉన్నా ఏజెన్సీ రైతాంగానికి చింత మాత్రం తీరడం లేదు. దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో వేల ఎకరాల్లోని ఆదివాసీలకు చెందిన భూములు బీడు భూములుగానే ఉన్నా ఆ భూములకు సాగునీరు అందించి ఆదివాసీ రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పం ప్రభుత్వానికి గాని, పాలకులకు గాని పట్టడం లేదు. దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**సీతమ్మసాగర్ ప్రాజెక్టు ఇక్కడ ... సాగునీటి జలాలు ఎక్కడో ..**

**ముగ్గురు మంత్రుల దృష్టి మైదానం వైపే**

**ఏజెన్సీ దుమ్ముగూడెంకు సాగునీటి కల్పనలో తీవ్ర అన్యాయం**

**ప్రగళ్ళపల్లి వద్ద మరో సీతారామ కోసం ఆదివాసీ రైతాంగం డిమాండ్**

## ఇంగ్లీషు బోధన మెరుగుపరచడానికి ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



2వ పేజీలో...

ఖమ్మం, ఆగస్టు 27, ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన మెరుగుపరచడానికి ప్రణాళిక బద్ధ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులు, ఇంగ్లీష్ మాధ్యమ ఉపాధ్యాయులతో ఇంగ్లీష్ బోధనపై

## వైద్యశిబిరాలను నిర్వహించాలి : కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు27 – ప్రభాతవార్త:
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.



16వ పేజీలో...

# ఖమ్మంలో హైటెన్షన్

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్‌లో కబ్జాకోరుగా పేరుందిన ఆ ప్రజాప్రతినిధి కాంగ్రెస్ బడా నేతలతో సాన్నిహిత్యం పెంచుకొని తమ కళ్ల ముందు ఈ సంఘటన జరుగుతున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెలుగుమట్ల పంచాయితి పరిధిలోని భూదాన భూమిలో జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన పేదలు వందలాది మందిగా వచ్చి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. ఆ భూదాన భూమి సమీపంలో తమ పట్టా భూమి ఉందని కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ పోలీసుల సహాయంతో, గుండాల సహాయంతో మధ్యాహ్నం 12గంటలకు చేరుకొని సాయంత్రం 6గంటల వరకు ఈ తతంగం నడిపారు. ఏసిపి రమణమూర్తి ఆధ్వర్యంలో ఖమ్మం త్రిటౌన్ సిఐ, ఖమ్మం అర్బన్ సిఐ నేతృత్వంలో 50 మంది వరకు పోలీసులు అక్కడ పహరా ఏర్పాటు చేశారు. చట్ట ప్రకారం భూమి ఎవరిదైతే వాళ్లు స్వాదీనం చేసుకోవచ్చుకానీ రౌడీ షీటర్లతో దౌర్జన్యానికి దిగడం పట్ల పేదలు తిరగబడ్డారు. సాయంత్రం 6గంటల సమయంలో ఇరువర్గాల పోరుతో రబియా అనే మహిళ తలకు బలమైన గాయం కావడంతో నిరుపేదలు చేతికి దొరికిన హస్తాలు ఉపయోగించడంతో రౌడీషీటర్లు పరుగో పరుగు అంటూ కాళ్లకు బుద్ధి చెప్పారు. అంత మంది పోలీసులు ఉండి కూడా చోద్యంగా చూడటం పట్ల పేదలు తీవ్ర స్థాయిలో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మీ కళ్ల ముందే మా గుడిసెలు పీకేస్తున్న మా ఇండ్లలో చొరబడి సామాన్లు ధ్వంసం చేస్తున్న మీన మేషాలు లెక్కించారని దుయ్యబట్టారు.

**పదేండ్లు కబ్జాలే::**

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆయన ప్రాంతంలో లెక్కలేనన్ని కబ్జాలకు పాల్పడ్డారు. బీఆర్ఎస్ ఓటమి చెందగానే తమకున్న పరిచయాలను ఉపయోగించుకొని కాంగ్రెస్ నేతలో సాన్నిహిత్యం పెంచుకున్నారు. దీంతో అధికార పార్టీ నేతలు కూడా బీఆర్ఎస్ పాలనలో కబ్జాలపై కొరడా గుర్తించి కొందరిని జైళ్లకు కూడా పంపారు. ఈ కబ్జా కోరు అయినా నేతలు మాత్రం తనకున్న ఆర్థిక బలం అంగబలంతో ముట్టుకునే ప్రయత్నం కూడా చేయలేదు. రోటరినగర్, గొల్లగూడెం, కొత్తగూడెం ప్రాంతాలలో ఎక్కడ చూసినా వీళ్ల కబ్జాలే కనిపిస్తున్నాయి. అధికార పార్టీ నేతలు మాత్రం ఈ కబ్జాలపై నోరుమెదపకపోవడం పట్ల జిల్లాలో చర్చనీయాంశమైంది. నాగార్జున సాగర్ పంట కాలువను సైతం ఆక్రమించి ఆపార్టుమెంట్లు, బిల్డింగ్‌లు నిర్మించి కోట్లు దండుకున్నారు. ఈ భూమి వివాదంలో కోర్టు ఆదేశాల ప్రకారం చట్టరీత్యా చర్యలకు ఉపక్రమిస్తే ఈ సమస్య పోలీసులపై విమర్శలు ఉండేవి కావని గుడిసె వాసులు పేర్కొంటున్నారు. వాళ్ల సమక్షంలోనే తమపై దాడులు నిర్వహించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ కబ్జాకోరులు అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని వారి స్వాదీనంలో భూములకు విముక్తి కల్పించాలని వివిధ ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి.

# చెంతనే గోదావరి నది ఉన్నా తీరని చింత

(మొదటి పేజీ తరువాయి..)

గత రెండు సంవత్సరాల క్రితం సుమారు రూ.4వేల కోట్ల నిదులతో సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపట్టింది. బ్రిటిష్ హయాంలో 1860వ సంవత్సరంలో దుమ్ముగూడెం వద్ద గోదావరిపై సర్ ఆర్దర్‌కాటన్ దొర ఆధ్వర్యంలో నిర్మించిన ఆనకట్టకు 200ల మీటర్ల దిగువన సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులను చేపట్టారు. బహుళార్ధ సాధక ప్రాజెక్టుగా రూపుదిద్దుకునేందుకు పనులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు 68 గేట్లు అమర్చి సుమారు 1.8కిలోమీటర్ల మేరకు గోదావరి నదిపై నిర్మాణం చేపట్టేందుకు పనులు చకచకసాగుతున్న సమయంలో పర్యావరణ అనుమతులు లేకపోవడంతో గ్రీన్ ట్రిబునల్ కోర్టు ప్రాజెక్టు పనులను నిలుపుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుమారు 36 టీఎంసీల నీటినిల్వ ఉండేలా డిజైన్ రూపొందించి ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. దాదాపు ప్రాజెక్టు పనులు సగం వరకు పూర్తి అయిన సమయంలో కోర్టు ఆదేశాలతో ఎక్కడ పనులు అక్కడే నిలుపుదల చేశారు. సీతారామప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇక్కడ నిల్వ ఉన్న నీటిని అశ్వాపురం మండలంలో నిర్మించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగు, త్రాగునీరు అందించేందుకు సీతారామప్రాజెక్టు పనులను వేగవంతం చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఉమ్మడి జిల్లా పర్యటనకు వచ్చి ట్రయన్ రన్ నిర్వహించారు. ఇంతవరకు బాగానే ఉన్నా భద్రాచలం డివిజన్‌లోని సుమారు 100 గ్రామాలు ఉన్నా దుమ్ముగూడెం మండలానికి ఈ ప్రాజెక్టు వల్ల చుక్క నీరు కూడా అందే అవకాశం లేదని, ఇక్కడ రైతాంగం దిగులు చెందుతుంది. పక్కనే గోదావరి నది, నదిపై ప్రాజెక్టు నిర్మాణాలు జరుగుతున్నా ఈ ప్రాంత రైతాంగానికి త్రాగు, సాగునీరు అందించేలా ప్రభుత్వం ఎటువంటి ప్రణాళికలు చేపట్టకపోవడం ఆదివాసీ రైతాంగానికి అన్యాయం చేయడమేనని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. వేటకోట్లు వెచ్చించి ప్రాజెక్టులు నిర్మించి కనీసం 100ల కోట్లు వెచ్చించి అయినా దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి వద్ద మరో సీతారామ ప్రాజెక్టు వద్ద అశ్వాపురం మండలంలో నిర్మించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మాదిరిగానే మరో సీతారామప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రగళ్ళపల్లి వద్ద నిర్మించినట్లు అయితే దుమ్ముగూడెం మండలం ఆదివాసీ ప్రాంతం పూర్తిగా సస్యశ్యామలం అవుతుందని రైతులు భావిస్తున్నారు. వేలకోట్లు వెచ్చించకపోయినా కనీసం వందల కోట్లు వెచ్చించినా గ్రావిటీ ద్వారా రైతాంగానికి సాగునీరు అందుతుందని, తద్వారా ఆదివాసీ రైతాంగం అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉంటాయని అభిప్రాయపడుతున్నారు. ప్రతి యేటా కళ్ళముందే గోదావరి నదిలో లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రంలోకి పోతుంటే అట్టి నీరును ఒడిసిపట్టి రైతాంగానికి సాగునీరు అందించేలా ప్రయత్నాలు ప్రభుత్వం చేయడం లేదని రైతులు దుయ్యబడుతున్నారు. ఏది ఏమైనా మైదాన ప్రాంత రైతాంగం కోసమే కాకుండా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ రైతుల అభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం దృష్టిసారించి సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ద్వారా అయినా దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు సాగు, త్రాగునీరు అందించాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

**-సీతమ్మసాగర్ పూర్తి అయితే ప్రగళ్ళపల్లి లిఫ్ట్ జలసమాధి**

దుమ్ముగూడెం వద్ద గోదావరినదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సీతమ్మసాగర్ నిర్మాణం పూర్తి అయితే ఎగువున ఉన్న ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిగా జలసమాధి కానుంది. ప్రస్తుతం ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రూ.3వేల నుంచి రూ.4వేల ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు పూర్తి అయితే ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా జలసమాధి అయ్యి ఆ మూడువేల ఎకరాలకు కూడా సాగునీరు ప్రశ్నార్ధకంగా మారనుంది. ఇన్ని ప్రమాదాలు పొంచి ఉన్నా ప్రగళ్ళపల్లి లిఫ్ట్ అభివృద్ధిపై కూడా ప్రభుత్వ పెద్దలు నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్థానంలో మరో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించాలని ఈ ప్రాంత రైతాంగం ఆందోళన బాట పట్టే అవకాశాలు ఉన్నాయి.

# ఇంగ్లీషు బోధన మెరుగుపరచడానికి ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో అరగంట క్రీడలకు అన్ని తరగతుల వారికి అరగంట ఇంగ్లీష్ బోధన ఎంపిక చేసిన తరగతుల వారికి తప్పక ప్రతి రోజు కేటాయించాలని, ఈ దిశగా రోజువారి టైం టేబుల్ రూపకల్పన చేయాలని అన్నారు. తరగతిలో సంభాషణ పూర్తిగా ఇంగ్లీష్‌లో జరిగేలా చూడాలన్నారు. ప్రతి విద్యార్ధి, గ్రామర్ దోషాలున్న ఇంగ్లీష్‌లో మాట్లాడగలిగేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. తెలుగు మీడియం చదివి,తెలుగు ప్రాదాన్యతతో ఉన్న ఉపాధ్యాయులకు ఇంగ్లీష్‌పై పట్టు కలిగేలా శిక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ మాద్యమంలో విద్యార్ధులను తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి ప్యానెళ్లను ఇంగ్లీష్‌పై పిల్లలకు ఉత్సాహం కలిగేలా మంచి కంటెంట్ గల గేయాలు, చిత్రాలు ప్రదర్శించి వారి దృష్టిని ఇంగ్లీష్‌పై మల్లేలా చూడాలన్నారు. నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేసి, ప్రయోగాత్మకంగా ఒక ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. విద్యార్ధుల్లో నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.బాష అనేది ఒక ఆయుధమని, ఈ దిశగా ఇంగ్లీష్ బాష పిల్లలు నేర్చుకోవాలనే ఆకాంక్ష కలిగేలా ఉపాధ్యాయులు చూడాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాదికారి సోమశేఖరశర్మ, ఏఎంఓ జి.రవి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జగదీష్, రామనాదం, వసంత,ఎస్.రవి పాల్గొన్నారు.



## డ్రైనేజి వ్యవస్థ పటిష్టం

### రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం,ఆగస్టు 27, ప్రభాతవార్త:**

వర్షపు నీటితో ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజి వ్యవస్తను పటిష్టం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి నగరంలోని 29వ డివిజన్ ప్రకాష్‌నగర్‌లో రూ.95లక్షల వ్యయంతో నిర్మించనున్న వర్షపు నీటి డ్రైనేజి, సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. నిర్మాణ పనులు నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు కొప్పెర సరిత, ఉపేందర్, మేడారపు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, గజ్జల లక్ష్మి, వెంకన్న, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ మొక్కలు వెంటనే తొలగించండి: ఎంపీడీవో

**పినపాక, ఆగస్టు 27 – ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని ఎంపీడీవో రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ... కోనో కార్పస్ మొక్క ప్రజలకు ప్రాణాంతకం అని, ఈ మొక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పాడి వల్ల అలర్జీ, శ్వాసకోశ, ఆస్తమా సమస్యలు వస్తాయని పర్యావరణ వ్యవస్థలో ఎలాంటి ఉపయోగం లేకపోగా అనేక దుష్ప్రభావాలను కలగజేస్తుందని ప్రభుత్వం గుర్తించి ఆ మొక్కలు వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం అన్ని పంచాయతీల్లో కోనో కార్పస్ మొక్కలను వెంటనే పంచాయతీ సిబ్బంది తొలగించాలని ఆదేశించారు. అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఓటరు కార్డులో తప్పులు సరి కోసం ఇంటింటి సర్వే: డీటీ సమ్మయ్య

**పినపాక, ఆగస్టు 27 – ప్రభాతవార్త:**



గ్రామాల్లో ఓటర్లకు సంబంధించిన ఓటరు కార్డులలో తప్పులను సరిచేసుకునేందుకు ఆయా గ్రామ పంచాయతీల బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చి సర్వే చేపడతామని డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య తెలియజేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఎల్‌వోలు పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఓటరు కార్డుల్లో తప్పులు సరిచేయడం, నూతన ఓటరు కార్డులకు అర్హులైన వారి దగ్గర నుంచి ధరఖాస్తులు చేయించడం చేపట్టాలని ఆదేశించారు. ఓటరు కార్డులో పేరు, ఫోటో ఇంటి నంబర్, అడ్రస్, ఇంతర వివరాలు మార్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఫామ్ నంబర్ 8లో ఇంటి వద్దనే బీఎల్‌వోలు ధరఖాస్తులు చేయాలని తెలిపారు. ఓటర్లు బీఎల్‌వోలు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు సహకరించాలని అన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారు ఫాం నంబర్ 6లో నూతన ఓటుకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమేష్, సురేష్, రోశయ్య, బీఎల్వోలు పాల్గొన్నారు.

# అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించం

**-అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**-ప్రతినెలా నిర్వహించే సమావేశంలో అధికారులందరు పాల్గొనాలి**

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేయక తప్పదు**

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,ఆగస్టు27,ప్రభాతవార్త*

అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో జరిగిన అధికారుల జనరల్ బాడి రివ్యూమీటింగ్‌లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ అధికారులు ప్రజల కోసం పనిచేయాలని లేనియెడల సస్పెండ్‌కు గురికాక తప్పదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ప్రతి నెలా నిర్వహించే రివ్యూమీటింగ్‌లో పాల్గొనాలని పాల్గొనని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు అప్రమత్తంగా ఉంటూ సేవలందించాలని లేనియెడల వేటు తప్పదన్నారు. రైతులకు విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండాలని,



ప్రజలు ఫోన్ చేస్తే ఏ అధికారి అయినా తక్షణమే స్పందించాలని అలా స్పందించని యెడల బాధితులు నా వద్దకు వస్తే అట్టి అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు విధులకు హాజరుకాకుండా కిందిస్థాయి అధికారులకు ఫోన్‌చేసి పనులు చేపిస్తానంటే ఆయా అధికారులను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చోబెడుతామన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలు ప్రతి ఒక్క అధికారిని పర్యవేక్షిస్తూనే ఉంటానని అధికారులకు ఎలాంటి సమస్యలున్నా తక్షణమే నన్ను సంప్రదిస్తే సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేవిధంగా అధికారులు అహర్నిశలు కృషిచేయాలని, అధికారులు ప్రజల పక్షాన ఉంటూ సక్రమంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కై ఇంటర్నెట్‌లో ఆర్టీసి కార్గో ప్రారంభం

*పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని చౌరస్తాలో గల స్కై ఇంటర్నెట్‌లో ఆర్టీసి కార్గో సేవలు మంగళవారం వరంగల్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పవన్‌కుమార్ ప్రారంభించారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు తక్కువ సమయంలో కొరియార్ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. వ్యాపారస్తులు, రైతులు, మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. వరంగల్ రీజియన్ సేల్స్ లీడర్ ఎస్.రామయ్య, కార్గో ఏజెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

*కురవి,ఆగస్టు27,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అవని ఫౌండేషన్ వారు విద్యార్థులకు నోట్‌బుక్స్ సమకూర్చి మంగళవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవని ఫౌండేషన్ వారు విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణి చేయడాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో పేద విద్యార్థుల సహాయార్థం ఇలాంటి అనేక కార్యక్రామలను నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. సంస్థ సభ్యులు, పాఠశాల ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*కురవి,ఆగస్టు27,ప్రభాతవార్త*



మండలంలోని మొద్గులగూడెం గ్రామంలో సిఎం సహాయనిధి కింద ధరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోడి రాములు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో అన్నివర్గాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. అనారోగ్యాల పాలై ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారు సిఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోం గడిల బిక్షపతి, కందిపాటి బాబు, మల్లయ్య, వెంకటేశ్వర్లు, గబ్బర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేధిక నూతన కమిటీ ఎన్నిక

*మరిపెడ,ఆగస్టు27,ప్రభాతవార్త*

మున్సిపాలిటికేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం జనవిజ్ఞానవేదిక మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక నిర్వహణ అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, కోశాధికారి సాహితి, శ్రీనివాస్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా సీతరాంపురం పాఠశాల ప్రధానోపాద్యాయులు రామచంద్రు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతరావులు హాజరయ్యారు. నూతన కమిటీలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షునిగా బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఐనాల నవీన్, కోశాధికారిగా లాల్‌చంద్, ఉపాధ్యక్షులుగా అనుముల సుధాకర్, జనార్ధనాచారి, గౌరవ సలహాదారుగా కాలునాయక్, గౌరవ అధ్యక్షునిగా మందాడి రామచంద్రు, అనంతరావు, ఊరుకొండ శ్రీనివాస్, కార్యదర్శులుగా శ్రీనివాస్, స్వప్న, వెంకన్న, విద్యా కన్వీనర్‌గా వీరస్వామి, ఆరోగ్య కన్వీనర్‌గా రాజేశ్వర్‌రావు, సైన్స్ కమ్యూనికేటర్‌గా ఉదయ్, పర్యావరణ కన్వీనర్‌గా మంగు, చెకుముకి కన్వీనర్‌గా సుబాన్, ఆడిట్ కన్వీనర్‌గా యాకయ్య, సమతా కన్వీనర్‌గా రాజకుమారి, సోషల్‌మీడియా కన్వీనర్‌గా తిరుమలరావు, సోషల్ జస్టిస్ కన్వీనర్‌గా శ్రీశైలంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.




## ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు27,ప్రభాతవార్త*



మున్సిపాలిటి పరిధిలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్న వారి ఇళ్లకు ఇంటినెంబర్‌తో పాటు పట్టాలు అందజేయాలని సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డిలు కోరారు. మంగళవారం సిపిఎం పట్టణ కార్యదర్శి రావుల రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కొద్దిపాటి ఇళ్ల స్థళాలు కొనుగోలు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. పట్టణంలోని వీదిలైట్లు లేక శివారు కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఇంటి నంబర్లు, వీదిదీపాల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిపిరి యాకయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, వెంకన్న, కోటి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మహిళ అధ్యక్షురాలికి ఘన సన్మానం

*మహబూబాబాద్,ఆగస్టు27,ప్రభాతవార్త*



సేవాలాల్‌సేన తెలంగాణ రాష్ట్ర మహిళావిభాగం అధ్యక్షురాలు లకావత్ పద్మాబాయిని మంగళవారం జనగాంలో ఘనంగా సన్మానించారు. సేవాలాల్ వ్యవస్థాపకులు ధరావత్ ప్రేమ్‌చంద్‌నాయక్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబునాయక్‌ల ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నుకున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లకావత్ పద్మాబాయి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషిచేస్తానని, మహనీయుల ఆశయాల సాధనకై పనిచేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో సేవాలాల్‌సేన సంఘం ప్రతిష్ట కొరకు అందరం కలసికట్టుగా సమిష్టిగా కృషిచేద్దామాన్నారు. జనగాం జిల్లా సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సరోజ, భాగ్యలక్ష్మి, సునిత, ధనలక్ష్మి, శారధ, లక్ష్మణ్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు27,ప్రభాతవార్త*



మహాగాయత్రి అమ్మవారి ఆలయ పురోభివృద్ధి కార్యక్రమాల కోసం పట్టణానికి చెందిన రిటైర్డ్ ఇంజనీర్ పర్కాల విజయపాల్‌రెడ్డి-రమ దంపతులు ఆలయ ప్రధాన పూజారి వంకోజు జలేంద్రాచార్యులకు మంగళవారం రూ.1లక్ష 116విరాళాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ వీరి స్ఫూర్తితో భక్తులు విరాళాలు అందజేసి ఆలయ ప్రాంగాణంలో నిర్మించే కళ్యాణమండపానికి సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌స్థాయిలో సభ్యత్వాలు అయ్యేలా చూడాలి

*కురవి,ఆగస్టు27,ప్రభాతవార్త*

బూత్‌స్థాయిలో సభ్యత్వాలు నమోదు అయ్యేలా చూడాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొణతం పెంటయ్య పిలుపునిచ్చారు. మంగళవారం బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు రామోజు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కేంద్రంలో ఒక్కొక్క బూత్‌కి సహప్రముఖ్, ఇంచార్జులు కలసి బూత్‌కు 200మందికి తగ్గకుండా సభ్యత్వం నమోదు చేయాలన్నారు. మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని ప్రజలు బిజెపి వైపు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాప్రముఖ్ కొణతం వెంకటేష్, భూక్య కృష్ణ, మాలోతు వెంకన్న, రెడ్డి, నరేందర్, రాంజి, రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## వైట్‌నాగారం గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో మండల పరిధిలో వైట్ నాగారం గ్రామంలో సోమవారం ఇంటింటి సర్వేను నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో వైద్యశిభిరాన్ని నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



మండల పరిదిలోని మొరంపల్లిబంజరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హస్పిటల్లో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఓపీ రిజిస్టర్, మెడిసన్ స్టోర్ రూం, రక్త పరీక్ష కేంద్రం, బెడ్‌లు, డెలివరీ రూమ్స్‌లను పరిశీలించి వైద్య సేవలు పట్ల డా.సాహితిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కోసం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి ప్రజలు ఆరోగ్యంమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని, అన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని నాగినేనిప్రోలు గ్రామపంచాయతీ గొమ్మూరు కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బాగంగా చిన్నారులు కృష్ణుని గోపిక వేషంలో అలరించారు. ఉదయం నుంచి కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంలో గ్రామపెద్దలు మహిళలు యువత, కాలనీవాసులు పాల్గొన్నారు.



# మానవాళి మనుగడకే ముప్పుగా మారిన కోతులు, కుక్కలు

**-తక్షణమే మెల్కొనకపోతే జనజీవనం అస్తవ్యస్తం**

**-శాశ్వత పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా**

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**

*మహబూబాబాద్,ఆగస్టు26,ప్రభాతవార్త*



మానవాళి మనుగడకే కోతులు, కుక్కలు, దోమలు ముప్పుగా మారాయని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగం తక్షనమే మెల్కొనకపోతే జనజీవనం అస్తవ్యస్తం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇప్పుడు సామాజిక సమస్య అని తెలంగాణ ప్రజలను ఆర్థికంగా దెబ్బతీసే సమస్య అని దీంతో ప్రజలు బిక్కుబిక్కు మంటూ జీవిస్తున్నారన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కోవాలన్నారు. జీవకోటి మద్య సమతూల్యం ఎంత అవసరమో మానవాళి రక్షణకు చర్యలు తీసుకోవడం అంతే అవసరం అన్నారు. ఈ సమస్యను శాసనమండలిలో లెవనెత్తానని దీన్ని అత్యవసరమైందిగా, ప్రాధాన్యత ఇవ్వాల్సిన విషయంగా తీసుకొని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణలో కోతులు, కుక్కలు కరువడంతో 342కేసులు నమోదైనట్లు తెలిపారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఒక్కటే వార్త వినిపిస్తుంది. కోతులు, కుక్కలు చిన్నపిల్లలపై దాడులు చేసి చంపేస్తున్నాయని వింటున్నామని అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, ప్రజాసంఘాలు కలసికట్టుగా కృషిచేయాలన్నారు. తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ రంగం పూర్తిగా మారిపోయిందని కోతుల తాకిడితో రైతులు పంటల తీరును మార్చుకున్నారన్నారు. ప్రస్తుతం సాగుచేస్తున్న పంటలకు నష్టం వాటిల్లుతుందని ఉత్పాదకత కోల్పోవడం, తాము ఎంచుకున్న పంటలను సాగుచేయలేకపోవడం వల్ల రైతంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుం దన్నారు. తెలంగాణలో కోతుల కాటుకారణంగా ప్రతి సంవత్సరం అనేక మరణాలు నమోదు అవుతున్నాయని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వాటి బారి నుండి రక్షించుకోవడానికి మానవులు ఖర్చు చేయాల్సి రావడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. కోతులు, కుక్కల బారి నుండి మనుషులను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి లెటర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు రవి, మంగళంపెల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న, ఎడ్ల వేణు, కరుణాకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో డిజేలకు అనుమతి లేదు

**-మరిపెడ ఎస్సై బి.సతీష్**

*మరిపెడ,ఆగస్టు26,ప్రభాతవార్త*



సెప్టెంబర్ 7న నిర్వహించే గణేష్ ఉత్సవ మండపాల్లో డిజెలకు అనుమతి లేదని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవ మండపాల నిర్వహకులు 24గంటలు అందుబాటులో ఉండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. మంటపాల వద్ద మండే వస్తువులు, టపాసులు ఉంచరాదని, డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైకుల కొరకు పై అధికారుల అనుమతి పొందాలన్నారు. అదేవిధంగా స్థలం యొక్క యజమాని, విద్యుత్‌శాఖ అనుమతి పొందాలన్నారు. అధిక శబ్ధం వచ్చే విధంగా సౌండ్ పెట్టరాదన్నారు. మండపాల వద్ద మద్యపానియాలు, జూదం ఎద్దైనా చట్టవిరుద్ధమైన, సంఘ వ్యతిరేకమైన పనులు చేయరాదన్నారు. మంటపాల వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. ఎద్దైనా అత్యవసరమైతే డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పెషంట్‌ల వివరాలు జిల్లా కార్యాలయానికి తెలియజేయాలి

*మహబూబాబాద్,ఆగస్టు26,ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు పెషంట్ల వివరాలు నమోదు చేసుకొని ఎంతమందికి పరీక్షలు నిర్వహించారు నివేదికను ప్రతిరోజు జిల్లా వైద్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న జ్వర పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరబాదితుల యొక్క గ్రామం, ఇంటి నెంబరు, సెల్‌నెంబరు, పూర్తి చిరునామను నమోదు చేసుకోవాలన్నారు. పరీక్షల అనంతరం డెంగ్యూ, మలేరియా పాజిటివ్ నిర్ధారణ అయినచో చికిత్స అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో తిమోపాస్, బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ వేయించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకొని ఎవరైనా డెలివరికి దగ్గర్లో ఉంటారో వారిని అడ్మిట్ చేసుకొని నార్మల్ డెలివరి అయ్యేలా చూడాలన్నారు. ఎవరు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు శ్రీలత, శైలజ, ఆశాలు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రవీందర్‌రావుపై కేసు నమోదు చేయాలి

**-టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ దేవేందర్**

**ఫిర్యాదు చేసిన ఘనపురం అంజయ్య**

*మహబూబాబాద్,ఆగస్టు26,ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మహబూబాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ పెండ్యాల దేవేందర్‌కు పిర్యాదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని పట్టుకొని తీవ్రస్థాయిలో చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల రవీందర్‌రావు ఇంటి ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీకి అహంకారం పెరిగి ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడ్డారని అన్నారు. ఎస్సారెస్పి కాలువను ఆక్రమించుకొని బి.ఈడి కాలేజిని నిర్మించుకున్నారని ఆరోపించారు. నువ్వు చేసిన తప్పుడు పనులను కచ్చితంగా సిఎం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దస్రునాయక్, పింద్రాల రాందాసు, తోట వెంకన్న, వీరేందర్, వెంకటేశ్వర్లు, గుంజె హన్మంతు, సింగం మనోహర్, వరప్రసాద్, సతీష్, ఫజాయ్, కృష్ణ, సంతోష్, రాము, వెంకన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు26,ప్రభాతవార్త*



శ్రీ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందురోజే పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులకు శ్రీకష్ణ,గోపికమ్మల వేషాధారణలు వేయించి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కుంటుంబంలోని మహిళలు తమ పిల్లలకు శ్రీకష్ణ, గోపికమ్మల వేషాధారణలు వేయించి మురిసిపోయారు. యాదవులకు ప్రీతిపాత్రమైన పర్వదినం సందర్భంగా జిల్లాకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో యాదవులు పురవీదుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి వాటిని కొట్టేందుకు యాదవులు పోటీ పడ్డారు. అందుకే ఈ పండుగను ఉట్లపండుగ అని కూడా అంటారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలకు, కృష్ణమందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దుష్ట శిక్షణ శిష్టరక్షణ కోసం మహా విష్ణువు తన ఎనిమిదవ అవతారంగా అవతరించిన ఈ కృష్ణాష్టమి రోజున భక్తులు ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణున్ని పూజించారు.

# మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకొని పతకాలు గెలుపొందాలి

**- అండరన 14 జిల్లాస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు**

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
మేజర్ ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకొని పతకాలు గెలుపొందాలని క్రీడా సంఘాల ప్రతినిధులు అన్నారు. ఈ నెల 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక త్రీ ఇంక్లైన్‌లోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ముందస్తుగా అండర్



14 జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 60 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనగా ఈ పోటీలను సీనియర్ కరాటే మాస్టర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు



ఆదినారాయణ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం బాల బాలికలకు వివిధ కేటగిరిలలో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో తలపడి అత్యంత ప్రతిభ కనపర్చి క్రీడాకారులు గెలుపొందగా అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాశీహుస్సేన్ గెలుపొందిన బాల బాలికలకు సర్టిఫికెట్లు, పతకాలను అందించారు. అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.నిహారిక ఆధ్వర్యంలో జరిగిన కార్రయక్రమంలో ఇనిగాల మొగిలి, కే.శ్రీనివాస్, కృష్ణ, సభ్యులు, కోచ్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*చంద్రుగొండ, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
చంద్రుగొండ మండలంలోని అన్ని పంచాయతీల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు చేశారు. చిన్న పిల్లలకు కృష్ణుడి వేషధారణ వేయించి పండుగ జరుపుకున్నారు. సాయ ంత్రం సమయాల్లో ఆలయాల ముందు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం గొల్లగూడెం రైటర్‌బస్తీకి చెందిన రహీనా, యాకూబ్‌పాషా దంపతుల కుమార్తె అమీనా పుట్టకతోనే న్యూరోజనిక్ బ్లాడర్, కాన్స్టిపేషన్ అనే అరుదైన వ్యాధితో బాదపడుతోంది. ఈ సమస్యలను పాప ఏడు నెలల వయస్సులో డాక్టర్లు గుర్తించారు. 2019లో మలమూత్రాలను విసర్జనకు కృత్రిమంగా తొలగించేందుకు వైద్యులు అగ్మంటేషన్ సిస్టోప్లాస్టి, మానిటీ, ఎంపీసీఈ ప్రత్యేక శస్త్ర చికిత్స చేశారు. అప్పటి నుంచి పీడిరగ్ ట్యూబ్స్ ద్వారా మేమే ఈ ప్రక్రియను ప్రతీ రోజు 3 గంటలకు ఒకసారి చేయాల్సి ఉంటుంది. లక్షలు వెచ్చించి శస్త్ర చికిత్స చేయించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఇది జీవితకాల సమస్య అని వైద్యులు తెలిపారు. దీంతో మంత్రి పొంగులేటిని కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. ప్రతీ నెలా కనీసం రూ.15 వేలు ఖర్చు అవుతుంది. తమను ఆదుకోవాలని వేడుకున్నారు. పాపకు పింఛన్ మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, కూరపాటి రాజేష్, అంబటి శ్రీను, మహ్మద్, నవీన్, సందీప్, మౌనిష్, కేతన్, ఊటుకూరి విజయ్, ఊటుకూరి నవీన్‌లు పాల్గొన్నారు.



# పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
కాంగ్రెస్ నాయకుడు అజ్మీరా పూర్ణ కుటుంబాన్ని రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుడు పూర్ణ తండ్రి అజ్మీరా ఉమ్లా నాయక్ (60) ఈనెల 13న మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి సోమవారం పట్టణంలోని 20వ వార్డులోని పూర్ణ స్వగృహాన్ని సందర్శించారు. ఉమ్లా నాయక్ చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఉమ్లా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే వాడని గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల సంఘీభావం వ్యక్తం చేశారు. ఆత్మకు శాంతి చేకూరాలని, పూర్ణ సతీమణి 20వ వారునడ కౌన్సిలర్ అజ్మీరా సుజాతతో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆళ్ల మురళి, నాగ సీతారాములు, గోపాలరావు, కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, వై.శ్రీనివాస్‌రెడ్డి, సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*పాల్వంచ టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం పట్టణంలోని గాంధీనగర్‌లో సిద్దార్ధ పాఠశాలలో నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలు, గోపిక వేషధారణలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించి నటువంటి ఉట్టికొట్టే వేడుకలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి పగలగొట్టారు. పాఠశాల యాజమాన్యం బండి లక్ష్మణ్ మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని, అదే విధంగా ఈ ఏడాది ఎక్కువశాతం చిన్నారులు పాల్గొనే నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.






# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- కన్నుల పండువగా ఉట్టికొట్టే కార్యక్రమం**

*పినపాక, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు. ఇ బయ్యారం గ్రామంలో గల శ్రీ కృష్ణుడి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. చిన్ని కృష్ణయ్యకు ప్రీతిపాత్రమైన పాలు, నెయ్యి, వెన్న నేవద్యంలో సమర్పించారు. గ్రామాల్లో తల్లిదండ్రులు పిల్లలకు కృష్ణుడు, గోపిక వేషాలు వేసి మురిసిపోయారు. కృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడానడరు. అదే విధంగా గోపాలరావు పేట గ్రామంలో కురుమా గొల్లల ఆరాధ్యదైవం శ్రీకృష్ణుడు జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి కావడంతో గ్రామంలోని యాదవులు గ్రామ ప్రజలు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# ప్రతీ రోజు వాహనాల తనిఖీ నిర్వహించాలి

**- పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలి**

**- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 26 - ప్రభాతవార్త:*
స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై నరేష్‌తో మాట్లాడుతూ... వదిలి వెళ్లిన వాహనాలపై దృష్టి సారించాలని, అసలైన



ఓనర్లను ట్రేస్ చేయాలన్నారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే ద్విచక్రవాహనాలను అదుపులోకి తీసుకోవాలని, ప్రతీరోజు వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని, హెల్మెట్‌తో పాటు అన్ని పత్రాలు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం సిబ్బంది, హోం గార్డులు, కానిస్టేబుళ్లతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృత్తిపరంగా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. ఎండలో విధులు నిర్వహించే సమయంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు.



## పాల్వంచలో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



పాల్వంచలో మంత్రి పొంగులేటికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పాల్వంచలో నూతనంగా నిర్మించిన ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పాల్వంచలోని జెన్కో కాలనీ ఎదురుగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటికి స్వాగతం పలికారు. శాలువ కప్పి బొకేలతో సత్కరించారు. అనంతరం వాహన ర్యాలీతో ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో నాయకులు బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, జాలె జానకీరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, కాపరినత వెంకటాచారీ, చింతా నాగరాజు, చౌగాని పాపారావు, తుమ్మల శివారెడ్డి, కందుకూరి రాము, చాంద్‌పాషా, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, ఒలపల్లి రాంబాబు, పాబోలు నాగేశ్వరరావు, బానోత్ అనీత, బానోత్ బాలాజీ పాల్గొన్నారు.

## పాల్వంచలో కాటూరి లీగల్ అసోసియేట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పరిధిలోని ఎంఆర్వో ఆఫీస్ రోడ్‌లో పోలీస్ పెట్రోల్ బంక్ పక్కన నలుగురు లాయర్లు నూతనంగా ఏర్పాటు చేసిన కాటూరి లీగల్ అసోసియేట్స్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచకు చెందిన లాయర్లు కాటూరి సంజీవరావు, ఎన్.నరసింహాచారీ, కాటూరి రోహిత్, కే.బిందుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో కోర్టులకు సంబందించిన సలహాలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, వై.వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్‌రెడ్డి, కాపర్తి వెంకటాచారీ, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్‌రావు, పులి సత్యనారాయణ, చాంద్ పాషా, ఒలపల్లి రాంబాబు, మల్సూర్, ప్రభాకర్, తోగ్గూడెం కేసరి రాంమూర్తిలు పాల్గొన్నారు.

## త్రివేణిలో మదర్ థెరిస్సా జయంతి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో మాతృమూర్తి మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. పొరుగు వారికి సాయం చేసే విషయంలో ఈ తరం వారు మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, క్యాంపస్ ఇంచార్జి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మథర్ థెరిస్సా జయంతి వేడుకలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:

విశ్వమాత మథర్ థెరిస్సా 115వ జయంతిని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ పరిధిలోని కేటీపీఎస్‌సీ గేట్ వదనద ఉన్న ప్రాజెక్టు హాస్టల్‌లో ఉన్న విశ్వమాత మథర్ థెరిస్సా విగ్రహానికి కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. కడు పేదల పెన్నిధి మదర్ థెరిస్సా, అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న కరుణమయి మథర్, కుష్టు రోగులకు సేవలు చేసిన సహృదయురాలు థెరిస్సా, వికలాంగులకు, నిరాశ్రయులకు, క్షతగాత్రులకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కటుకూరి వెంకటేశ్వర్లు, మహేష్, బిక్షపతి, గఫార్, జర్పుల సేట్రాం, లచ్చా, మోహన్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, కటుకూరి రేణుక, బర్ల విజయ, కిన్నెర శిరోమణి, హలివేలు, బానోత్ లీలా, మోకాళ్ల మంగ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ మంత్రి పొంగులేటిని కలిసిన చిన్నారి విశ్వామిత్ర

చుంచుపల్లి, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్ జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిశారు. తనకు మూడు సంవత్సరాల వయస్సు ఉన్నప్పటి నుంచి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ రోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటుతున్నానని, ఇప్పుడు తనకు ఐదు సంవత్సరాలు అని, ఇప్పటికీ 3 వేల మొక్కలు పైగా నాటడం జరిగిందని అన్నారు. ప్రముఖులకు మొక్కలు ఇచ్చి పర్యావరణ కోసం ప్రచారం చేస్తున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చిన్నతనంలోనే సేవా భావం అలవర్చుకోవడం గొప్ప విషయమని చిన్నారిని మంత్రి అభినందించారు.

## 18 రోజులు అయినా దోషులను ఎందుకు అరెస్టు చేయలేదు

- జూడోపై లైంగిక దాడులకు ప్రభుత్వ వైఫల్యాలే కారణం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



బెంగాల్ ఆర్జికార్ ప్రభుత్వ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ మౌమితపై ఆగస్టు 9న రాత్రి హాస్పిటల్‌లోనే దారుణంగా అత్యాచారం చేసి హత్యచేసి 18 రోజులు అయినా ఇంత వరకు దోషులందరినీ అరెస్టు చేయకుండా కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం - వరంగల్ జిల్లాల ఏరియా నాయకుడు జే.సీతారామయ్య అన్నారు. దేశంలో ప్రతీ రోజు 80 మంది మహిళలపై లైంగిక దాడి జరుగుతోందని, రోజులపూ ప్రతీ 20 నిమిషాలకు ఒక మహిళపై అత్యాచారం, హత్య జరుగుతున్నాయని, ఇది మహిళలకు దేశంలో పాలకులు ఎలాంటి రక్షణ కల్పిస్తున్నారో అద్దం పడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. సోమవారం రైటర్స్ బస్తీలో ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మౌమిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసినా బేగం, మోకాళ్ల రమేష్, రాసుద్దీన్, ఆలీముద్దీన్, సంజీవరావు, వి.సురేష్, హర్జా, రావూరి ఉపేందర్‌లు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారు

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే నెరవేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకు ఆ ఊసే ఎత్తడం లేదని, ఇది సరైన పద్ధతి కాదని మండి పడ్డారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా పనిచేస్తూ వృత్తిపరంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న విలేఖరులు జీత, భత్యాలు లేక కుటుంబాలకు విద్యా, వైద్యం అందించలేక ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, వినయ్, బాచీ, మురళీ పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చంద్రుగొండ, ఆగస్టు 26 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలోని అన్ని పంచాయతీల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు చేశారు. చిన్న పిల్లలకు కృష్ణుడి వేషధారణ వేయించి పండుగ జరుపుకున్నారు. సాయంత్రం సమయాల్లో ఆలయాల ముందు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 26 - ప్రభాతవార్త:









శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అష్టమి వేడుకలను కొత్తగూడెంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజలు తమ పిల్లలను చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించారు. వారికి ప్రత్యేకంగా ముస్తాబు చేసి మురిసిపోయారు. తమ ఇళ్లను అందంగా ముస్తాబు చేశారు. అదే విధంగా ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణుడు పుట్టిన రోజు కావడంతో ఇళ్లను పూలతో అలంకరించి మామిడి తోరణాలు కట్టి చిన్ని కృష్ణయ్య పాదాలను పెట్టి తమ ఇళ్లల్లోకి ఆహ్వానించుకున్నారు.

# నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

## -పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై డ్రైవ్

మధిర,ఆగస్టు26(ప్రభాతవార్త)

వాహనచట్టం నిబంధనలను ప్రతిఒక్క వాహనదారుడు పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు. సోమవారం మధిర పట్టణంలోని ఆర్వికాంప్లెక్స్ నుండి ప్రధానవీధిపై ట్రాఫిక్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల యజమానులు, వర్తకవ్యాపారవర్గాలు తమ తమ సముదాయాల ముందు వాహనాలను పార్కింగ్ చేయడం, దుకాణాలను తమ తమ ఆవరణ పరిధికి మించి ముందుకు ఏర్పాటుచేసుకుని వాహనాల రాకపోకలకు ఇబ్బందులను కలుగచేయడం



చేయరాదని సూచనలు చేసారు. మధిర పట్టణంలో రహదారులు ఆక్రమించి పలువురు వ్యాపారాలను నిర్వహించడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్న ఫిర్యాదులపై ముందస్తుగా సూచనలు చేయడం జరుగుతున్నదని ఆమె వెల్లడించారు. అలాగే వాహన చట్టం ప్రకారం లైసెన్స్ లేనివారికి మైనర్లకు వాహనాలను ఇవ్వడం వాటిని వారు ఉపయోగించి తిరగడం నేరంగా తెలిపారు. డ్రంక్అండ్‌డ్రైవ్ ను కూడా నిర్వహిస్తున్నామని మద్యం సేవించి వాహనాలను నడపితే చర్యలు తప్పవన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వడం వారు రోడ్లపై తిరగడం గుర్తిస్తే వాహనాలతో పాటు వాటి యజమానులు,సదరు మైనర్ల తల్లితండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల చట్టాన్ని పటిష్టంగా అమలుచేయనున్నామని, ప్రతిఒక్క ద్విచక్ర,ఇతర వాహనదారులు చట్టపరిధికి లోబడి వ్యవహరించాలని ఆమె కోరారు.




## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బోనకల్ ఆగస్టు 26, ప్రభాతవార్త :



మండలంలోని పలు దేవాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోనకల్, గార్లపాడు దేవాలయాల్లో ఈ వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులు దేవాలయాలకు బారులు తీరారు. చిన్నారులు... కృష్ణుడు, గోపికల వేషధారణలో పలువురిని అలరించారు. చిన్నారులు, యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు నారాయణ మృతి

చింతకాని,ఆగస్టు 26, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకెన నారాయణ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. వారి మృతదేహానికి మండల కాంగ్రెష్ పార్టీ నాయకులు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం అని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కిసాన్ సెల్ అద్యక్షులు కొప్పుల గోవిందరావు, నేరడ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాల్‌రావు, మండల ఎస్సీ సెల్ అద్యక్షులు వనం చిన్నప్ప, మైనార్టీ నాయకులు అప్జల్, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్‌కె అబ్దుల్, మజీద్, పెరిక నందు, కొల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## 30న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### ఐఎన్‌టీయు జిల్లా గౌరవాధ్యక్షులు ఆవుల అశోక్ పిలుపు

చింతకాని,ఆగస్టు 26, ప్రభాతవార్త :



కజీబీవీ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న ఛలో హైదరా బాద్ కార్యక్ర మాన్ని జయప్రదం చేయండని ఐఎఫ్‌టీయు జిల్లా గౌరవాధ్యక్షులు ఆవుల అశోక్ సోమవారం పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతి శీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చింతెకాని కేజీబీవీ స్కూల్‌లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.... కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అందరిని పర్మినెంట్ చేయాలని, జీతాలు పెంచాలని, రిటైర్మెంట్ వయస్సును 65సంవత్సరాలు చేయాలని, రిటైర్ అయిన వారికి రూ. 5లక్షలు పరిహారం ఇవ్వాలని ఖాళీల సంఖ్య భర్తీ చేయాలని ఆయన తెలిపారు. అంతే కాకుండా పలు డిమాండ్ల పైన ఈనెల 30వ తేదీన హైదరాబాదులోని ఎస్పీడి కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పైన వాటి పరిష్కారం కోసం దృష్టి సారించాలని, లేని పక్షంలో ప్రజా ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. 15సంవత్సరాలుగా కేజీబీవీలో పనిచేసి 61సంవత్సరాలు నిండిన కారణంగా వందలాదిమంది వర్కర్స్‌ని ఏలాంటి రిటైర్మెంట్ బెనిపిట్స్ లేకుండా ఇంటికి పంపించారని, ఇది చాలా దుర్మార్గమైన విషయమని ఆయన అన్నారు. రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిపిట్స్ కింద రూ. 5లక్షలు ఇవ్వాలని, ఆ ఫోస్టుల వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండలన సాధన కోసం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ఛలో హైదరాబాద్‌కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, బాబు, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలి

### మంగళవారం కలెక్టరేట్ ధర్నాని జయప్రదం చేయండి...

### ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి

చింతకాని, ఆగస్టు 26, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ ఏలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు సోమవారం డిమాండ్ చేశారు. చింతకాని సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ. 2లక్షలు రుణమాఫీ కేవలం 50శాతం మాత్రమే పూర్తవగా ఖమ్మం జిల్లాలో 30శాతం మాత్రమే అమలైందన్నారు. జిల్లాలో 3,71,152మంది రైతులకు గాను 1,15,343మంది రైతులు మాత్రమే రుణమాఫీ నుంచి విముక్తులయ్యారని దీంతో మిగిలిన రైతులు తీవ్ర నిరాశ, ఆందోళనకు గురవుతున్నారన్నారు. రేషన్ కార్డు, పట్టాదారు పాసుబుక్, పీఎం కిసాన్ నిబంధనలు, రూ. 2లక్షలు పైబడి ఉన్న మొత్తం చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందనే నిబందనల వల్ల లక్షలాది మంది రైతులు రుణమాఫీకి దూరమవుతున్నారన్నారు. అర్హులైన ప్రతి రైతులకు రుణమాఫీ తప్పక చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా వ్యవసాయాధికారులకు ధరఖాస్తులు చేసుకుంటున్నా.. ఎప్పుడు రుణమాఫీ అవుతుందో స్పష్టత లేదన్నారు. రేషన్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, పీఎంకిసాన్ నిబంధనలు లాంటి షరతులు ఎత్తివేసి అందరికీ రుణమాఫీ అమలు చేయాలని, రూ. 2లక్షలు పైబడి ఉన్న రుణం మొత్తం చెల్లించాలనే నిబందనలు సడలించాలన్నారు. పహానీపై ఇచ్చిన పంట రుణాలు, చనిపోయిన రైతుల పంట రుణాలను కూడా బేషరతుగా రద్దు చేయాలన్నారు. నిర్ధిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికీ రుణమాఫీ పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రైతు రుణమాఫీ షరుతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఉదయం 10గంటలకు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి రవీంద్రబాబు, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, కొత్తపల్లి రమేష్, వెంకటి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

### ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు

బోనకల్ ఆగస్టు 26, ప్రభాతవార్త :



షరతులు ఎత్తివేసి రూ. 2లక్షలు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో విలేఖరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, పీఎంకేస్ నిబంధనలు లాంటి షరతులను ఎత్తివేసి అందరికీ రుణమాఫీ తక్షణమే అమలు చేయాలన్నారు. రూ. లక్షలు పైన ఉన్న రుణం మొత్తాన్ని చెల్లించాలనే నిబందనను సమరించాలన్నారు. పహాణీ మీద ఇచ్చిన పంట రుణాలను చనిపోయిన రైతుల పంట రుణాలను కూడా భేషరతుగా రద్దు చేయాలని కోరారు. నిర్థిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాకేందిక సమస్యను పరిష్కరించి అందరికీ రుణమాఫీ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అప్పులు పాలైన రైతులు, భూములను అమ్ముకున్నారని, అట్టి వారికి కూడా రుణమాఫీ చేయాలన్నారు. ఒక్కొక్క రైతుకు రూ. 4లక్షలు పైగా అప్పు ఉందని ఎటువంటి పంట రుణాలు అందలేదని, అట్టి రైతులు రూ. 2లక్షలు పైన ఉన్న అప్పును ఏలా తీర్చుతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2లక్షలు పైగా అప్పు ఉండి రుణమాఫీ కానీ వారి కోసం ప్రత్యేక యాప్ అంటూ రైతులను మభ్యపెట్టేందుకు మరో ప్రయత్నం అన్నారు. ఇప్పటికే రైతుల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని, ఈ యాఫ్ రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఈ డిమాండ్ల సాధనకై నేడు ఉదయం 10గంటలకు జరిగే ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున్న రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సీపీఐ నాయకులు బోళ్ళ ప్రసాదరావు, కొంగర భాస్కర్‌రావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులలో మధర్ తెరిసా జయంతి వేడుకలు

చింతకాని,ఆగస్టు 26, ప్రభాతవార్త :



మండల పరిధిలో ముదిగొండ గురుకులలో నోబుల్ శాంతి బహుమతి గ్రహిత, భారతరత్న, విశ్వమాత మిషనరీష్ ఆఫ్ చారిటీ వ్యవస్థాపకురాలు మదర్ తెరిసా జన్మదిన వేడుకలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది బి నాగేశ్వరరావు మాట్లాడుతూ.... తన జీవితమును మానవ సేవకు అంకితం చేసిన ధన్యజీవి శాంతి సహనం ప్రేమకు ప్రతిరూపం అయినా మధర్ తెరిస్సా జయంతి వేడుకలు పాఠశాలలు జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. పాఠశాలలో విద్యార్థులు అందరూ కూడా మదర్‌తెరిస్సా లాంటి సేవగుణం కలిగిన పుణ్యాత్మురాలను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. కె నాగేశ్వరరావు, పిజికల్ డైరెక్టర్ శ్రీను, హెచ్ఎస్ నాగలక్ష్మీ, సిబ్బంది కొండ్రు రామచంద్రు, రామచంద్ర, పెరిక కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ' హైడ్రా ' మాటేమిటి.?

## హైడ్రా చర్యల పట్ల హర్షం వ్యక్తం

**దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన ' హైడ్రా ' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసేట్స్ ) ఆధ్వర్యంలో అక్రమార్కుల చేతిలో ఉన్న వేలాది ఎకరాల విలువైన భూములను, కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ పరం చేయడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు కొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సందర్భంలో మారుమూల పల్లె గ్రామాలనుండి పట్టణాల వరకు కూడా వివిధ స్థాయిల్లో ఉన్న ఒక కేటగిరికి చెందిన రాజకీయ నాయకులు అక్రమంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నేడు రిజిస్ట్రేషన్ ల కోసం ఎగబడుతున్నారు. కొంతమంది ఈ పాటికే రిజి స్ట్రేషన్ ల పర్వం కూడా ముగించుకొని మరలా వాటిని మారుబేరం చేసుకుంటూ అనేక విక్రయాలు జరిపి కోట్ల రూపాయలకు పడగలేత్తారు. మరి ఏజెన్సీ ప్రాంతాలలో ఆక్రమణల సంగతిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా..? లేదా..? అంటూ స్థానికులు కొందరు చర్చించుకుంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన హైడ్రా కార్యక్రమంలో ఎటువంటి స్వార్థప్రయోజనాలు లేకుండా, పారదర్శకతతో



వ్యవహరిస్తున్నారని ఒక వైపు స్వాగతిస్తూనే మరొక వైపు మండలస్థాయిల్లో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గిరిజన గ్రామాలలో గిరిజన ప్రజల వ్యవసాయ సాగుభూములను సైతం అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించారని , హైదరాబాద్ వంటి నగరాలలో చట్టాలను అమలు చేస్తే సరికాదని, అట్టి చట్టాలను రాష్ట్ర మంతటా అమలుజరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాలతో సంబంధం లేకుండా ఆక్రమణలో ఉన్న ఎంతటి బడాబాబులకు చెందిన కట్టడాలనైనా నేలమట్టం చేయడం నిజంగా సాహసంతో కూడిన చర్యగా కొందరు భావిస్తున్నారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత పాలించిన పాలకులు కళ్ళుమూసుకున్నారా..? లేక భారీగా ముడుపులు పుచ్చుకున్నారో తెలియదుకానీ గత పదేళ్ళలో ఈ ఆక్రమణలు వారి దృష్టికి చేరకపోవడం, చేరినా చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని కొందరు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ వంటి నగరాలకే కాకుండా రాష్ట్రంలో ఉన్న వివిద జిల్లాలు, పట్టణాలు, మండలాలలో కూడా ఈవిధమైన ఆక్రమణలను తొలగించేలా ఈ ప్రభుత్వం చర్యలు చేట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కలక్టర్ లేదా ప్రత్యేకాధికారులను నియమించి మండలాలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నవారిపై తగు క్రమినల్ చర్యలు తీసుకోవాలని, కట్టడాలను పూర్తిగా నేలమట్టం చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**" చెరువులు,కుంటలు కబ్జా చేశారు. వాటిని వెంటనే తొలగించాలి " కారం శ్రీరాములు, ఆదివాసీ రాష్ట్ర మాజీ కన్వీనర్, జగ్గారం**

" హైదరాబాద్ లో హైడ్రా ద్వారా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిని తొలగిస్తున్నారు.సంతోషమే ఐనప్పటికీ మా దమ్మపేట మండలంలో ,ఇతర గిరిజన గ్రామాలలో చెరువులు, కుంటలు ఆక్రమించుకొని చెరువుశిఖాలను నకిలీ నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ప్రభుత్వ అధికారులు చెరువు శిఖం భూములను సర్వే జరిపించి చెరువులను ,కుంటలను కాపాడాలని కోరుతున్నాము. అలాగే గిరిజన గ్రామాలలో 1/70 చట్టంకు విరుద్ధంగా గిరిజనేతరులకు అక్రమంగా పట్టాదారు పుస్తకాలు జరిగాయి. వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి. "



**నాళా చట్టాన్ని పటిష్టంగా అమలు జరపాలి. అక్రమకట్టడాలను కూల్చాలి "..... పగడాల రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దమ్మపేట**



" వ్యవసాయ పట్టా భూములలో నాళా చట్టాన్ని పాటించకుండా నిబంధనలు తుంగలో త్రొక్కి వ్యాపారాలు చేస్తున్నారు. నాళా చట్టాన్ని పటిష్టంగా అమలు జరపాలి. వ్యాపార స్థలాలకు ప్రస్తుత కాలంలో వ్యవసాయ పట్టాలు ఉండటం చేత వాటికి రైతుబంధు కూడా యధావిదిగా అమలు జరుగుతోంది. అధికారులు విచారణ చేపట్టి తగు భూములను పరిశీలించి నాళా చట్టాన్ని అమలు చేయాలి. చెరువు శిఖాలను అక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చాలి. "

# మధిరకు స్వాగతం పలుకుతున్న 'చెత్తకుప్పలు'





**-వార్డుల్లో కుప్పలుగా పేరుకుపోతున్న చెత్త**

**-అస్థవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యం**

**- కౌన్సిలర్ల ఫిర్యాదులకూ కరువైన స్పందన**

**మధిర, ప్రభాతవార్త**

తెలంగాణ తొలిగుమ్మంగా ఆంధ్రరాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోకి సరిహద్దు పట్టణ ప్రాంతంగా ఉన్న మధిర మున్సిపాలిటీలోకి వస్తున్న వారికి చెత్తకుప్పల దుర్భరపరిస్థితి దుర్గంధ వాసనలు స్వాగతం పలుకుతుండడం నిత్యకృత్యంగా మారింది. గత ప్రభుత్వ కాలంలో డంపింగ్‌యార్డ్ పేరుతో నిర్మాణాలకు చెప్పపోసేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి రూ.లక్షలతో చర్యలు చేపట్టినప్పటికీ ఏళ్ళతరబడి కొనసాగుతున్న ఈదుర్గంధభరిత పరిస్థితి పట్టణాన్ని వీడకపోవడం ఈప్రాంత ప్రజలు భరిస్తున్న తీవ్రమైన సమస్యగా కొనసాగుతోంది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న పరిస్థితిలో ఒకవైపు ప్రభుత్వం పటిష్టమైన పర్యావరణం పారిశుద్ధ్యంపై చర్యలను వేగవంతం చేయాలని,గ్రామాలలో పట్టణ ప్రాంతాలలో వైద్యవిభాగంతో సమన్వయంతో అడుగులు వేయాలని ప్రజలను అనారోగ్యాల పాలుకాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇస్తున్న ఆదేశాలు ఆదిలోనే హంసపాదులా మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతుండడం గమనార్హం. పట్టణానికి సరిహద్దు ప్రాంతంగా ఉన్న మడుపల్లి, మధిరపట్టణశివారు రాయపట్నంబ్రిడ్జి ప్రాంతాలలలో చెత్తకుప్పలు,దుర్గందపు వాసనలను వెదజల్లుతుండడం, చెత్త రోడ్లపై పారపోస్తుండడం జరుగుతోంది. పట్టణంలోని వార్డుల్లో ప్రత్యేకించి 1టౌన్ పరిధిలో చెత్తకుప్పలు డ్రైనేజీ కాలువలు తీసే పరిస్థితులు నామమాత్రంగా మారాయి. ఇదే పరిస్థితి అన్నివార్డుల్లో కొనసాగుతుండడం గుర్తించాల్సిన అంశం. కొన్ని ప్రాంతాలలో రహదారులపైనే మురుగునీరు ప్రవహిస్తుండగా, ఈపరిస్థితి స్టేషన్‌రోడ్‌లోని ప్రధానరహదారిపై కూడా కొనసాగుతుండడం ఎప్పటినుండో కొనసాగుతూనే ఉంది. పట్టణంలో నెలకొన్న పరిస్థితులపై వార్డులకు బాద్యతవహిస్తున్న కౌన్సిలర్‌లు, పాలకమండలి కౌన్సిల్ సమావేశాలలో ఈఅంశంపై గొంతెత్తి మాట్లాడినా స్పందించాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం వారి బాద్యతారాహిత్యాన్ని వెల్లడిస్తుంది. సానిటేషన్ పర్యవేక్షణను నిర్వహించే బాద్యులు కూడా కనీసం కౌన్సిలర్ల ఫోన్‌లను కూడా ఎత్తే పరిస్థితి లేకపోవడం మున్సిపాలిటీలో పరిస్థితి ఎలా తయారైందో చెప్పకనే చెపుతుంది. కౌన్సిలర్‌ల ఫోన్‌లు ఎత్తలేని పరిస్థితిలో మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తుంటే సామాన్యులు చేసే ఫిర్యాదులకు ఏమేరకు స్పందన ఉంటుందో అంచనావేయవచ్చు. ప్రస్తుతం కొనసాగుతున్న సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఇప్పటివరకు మున్సిపల్‌శాఖ వైద్యశాఖతో సమన్వయం పరిచి వార్డులలలో జ్వరాల సర్వేను, ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు కాని చేపట్టకపోవడం ప్రజారోగ్యంపై మున్సిపాలిటీ వ్యవహరిస్తున్న తీరును వెల్లడిస్తుంది. మున్సిపాలిటీలో విధులను నిర్వహించాల్సిన యంత్రాంగం, పర్యవేక్షించాల్సిన అధికారులు చుట్టపుచూపువలె ఉద్యోగాలు చేస్తూ పాలకవర్గాన్ని అబాసుపాలు చేసే విధంగా వ్యవహరిస్తూ స్వచ్ఛమధిరను చెత్త మధిరగా మార్చేవిధంగా చేస్తున్న నిర్లక్ష్యపు విధి నిర్వహణలపై కౌన్సిలర్‌లు, అన్నివర్గాల ప్రజలు తీవ్రవిమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని, తక్షణమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిని తొలగించి కొత్తవారికి బాద్యతలను అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు. మధిర మున్సిపాలిటీని అభివృద్ధిపథంలో తీసుకువెళ్ళేందుకు మధిర శాసనసభ్యులు, డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టిసారించిన నేపథ్యంలో బాద్యతారాహిత్యమైన అధికారులు,యంత్రాంగపు విధినిర్వహణ స్థితి ఇందుకు ప్రతిబంధకంగా మారే పరిస్థితి ఉందని పలువురు పేర్కొనడం గమనార్హం.

# హైడ్రా వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకురావాలి

**- హైడ్రాను వెనక్కి తీసుకోవాల్సి వస్తే సీఎం రాజీనామా చేయాలి**

**- సేవ్ కొత్తగూడెం - సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**



హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకురావడంతో పాటు భద్రాద్రి జిల్లాకు కూడా కావాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీ నర్ జలాల్ అన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో... "నువ్వు రావాలయ్యా... నువ్వు కావాల య్యా..." అనే పేరుతో హైడ్రాను కోరు కునే వారితో కొత్తగూడెం పట్టణ కేం ద్రంలో ఒక కార్యక్రమం నిర్వహి ంచబడుతుందని, త్వరలో ప్రకటిస్తామని, దానికి వచ్చేవారు మాత్రమే కేవలం మెసేజ్ ద్వారా మాత్రమే అందరికీ టైం డేట్ తెలియజేస్తామని, వారు మాత్రమే ఇందులో జాయిన్ కావాలని ఆయన కోరారు. హైడ్రా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని, హైడ్రా మీద రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి నమ్మకం లేదని, పూర్తి నమ్మకం, విశ్వాసాన్ని కల్పించేలా ప్రభుత్వమే ఆ పనిని చేతుల్లో చూపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో హైడ్రాను వెనక్కి తీసుకోకూడదని, తీసుకోవాల్సి వస్తే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని అన్నారు. హైడ్రా తీసుకొచ్చి చెరువులు, కుంటలు ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణ కోసం భవిష్యత్ తరాల కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఒక వినూత్న ప్రయత్నం హర్షణీయమని, హైడ్రా కేవలం ప్రతిపక్ష నాయకులు, కక్ష సాధింపు చర్యలకే కాకుండా తమ సొంత పార్టీలో కూడా ఆక్రమణ దారులు ఉంటే కూల్చివేస్తామని, అలా కూల్చివేసి ప్రజలకు మంచి సందేశం పంపాలని కోరుతున్నా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నీతి నిజాయితీతో నిబద్ధతగా ఈ కార్యక్రమం కొనసాగించినంత కాలం రాజకీయాలకు అతీతంగా సంపూర్ణ మద్దతుగా ఉంటామని, రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను తీసుకొచ్చి రంగనాథ్ ఆఫీసర్ లాంటి నికార్సైన ఆఫీసర్లను ఆ శాఖకు చేర్చి ఎలాంటి ఒత్తిడీలు లేకుండా ఆ సంస్థ పనిచేసేలా ప్రభుత్వం చట్టం చేయాలని కోరుతున్నామన్నారు. ఆక్రమణదారులు కోర్టులకు వెళ్లినా కోర్టులు సైతం అలాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరుతున్నామన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## రెవెన్యూ, హౌసింగ్ సమీక్షలో

## రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వ భూములు పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మలనాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రెవిన్యూ, హౌసింగ్‌పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు పరిశ్రమలు, అభివృద్ధికి స్థలాలు ఎంతో అవసరమన్నారు. రఘునాథపాలెం మంలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్‌కి అడ్డుకట్ట వేయాలన్నారు. ఖమ్మం అర్బన్ మండలం గోళ్లపాడు చానల్‌పై ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ జీవో 58,59లపై న్యాయబద్దంగా లేని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి స్థలాలను స్వాదీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు, రక్షణ చర్యలు చేయాలన్నారు. రోడ్డు ఆక్రమణలు, అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న చోట ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. రోడ్ల విస్తరణపై దృష్టి పెట్టాలన్నారు. ఎస్ఎస్సీ భూములకు సంబంధించి చట్టబద్దంగా స్థలాల పంపిణీ, ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. చెరువులు, కాల్వల స్థలాల పరిరక్షణ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద ఏరోజుకారోజు తడి, పొడిచెత్త వేరు చేయడం, డిస్పోజ్ చేయడం జరగాలన్నారు. రహదారుల కిరువైపుల మొక్కలు నాటేటప్పుడు విస్తరణ కరెంట్ లైన్లను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నిర్మాణం చేపట్టిన అన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించి, అధికారులు అన్ని కాలనీలు సందర్శించి నిర్మాణ పనుల పరిస్థితిని తనిఖీ చేయాలన్నారు. ప్రారంభించిన ఇండ్లు పునాది లెంటల్, స్లాబ్ వరకు తుది దశలో ఉన్న ఇండ్ల పరిస్దితి వారిగా సమగ్ర నివేదిక సమర్పించానలని, ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి, లబ్దిదారులకు అందజేయడానికి అవసరమైన నిధుల వివరాలు సమర్పించాలని మంత్రి అన్నారు.

ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ గుర్తించిన స్థలాల పరిరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వివిధ దశల్లో ఉన్న డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిపై అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం.రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ హేమలత, పిఆర్ఇఇ వెంకట్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, హౌసింగ్ ఇఇ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారి గుడికి పోటెత్తిన జనం

### -శ్రావణమాసం చివరి మంగళవారం కావడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం చివరి మంగళవారం ప్రతి యేటా అమ్మవారి దేవాలయంలో దేవాలయానికి వచ్చే ఆడపడుచులకు అమ్మవారి తాంబూలాను అందించే ఆనవాయితీ ఉంది. కాగా ... ఆలయ అధ్యక్షుడు చుక్కగణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దేవాలయానికి వచ్చిన ఆడపడుచులకు అమ్మవారి వద్ద పూజలు నిర్వహించి ఉంచిన తాంబూలాలు అనగా .. పసుపు, కుంకుమ, గాజులు, రవికలబట్ట, అమ్మవారి ప్రసాదాన్ని ఆడపడుచులకు అందించారు. ఉదయం అమ్మవారికి వెంకటాపురం గ్రామానికి చెందిన వేములప్రభాకర్‌రావు కుటుంబసభ్యులు సమర్పించిన పట్టుచీర, పూలమాలలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. వారు అమ్మవారికి సుమారు రూ.10,116లతో, అలంకరణ అన్నదానానికి దేవాలయానికి విరాళం అందించారు. అలాగే సాయంత్రం అలంకరణ విజయవాడ వాస్తవ్యులు టీ.ఉదయ్‌కిరణ్, వసంత దంపతులు వారి కుటుంబ సభ్యులు అందించిన పట్టుచీరతో అలంకరణ, రూ.15వేలు అన్నదానం నిమిత్తం దేవాలయానికి అందించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మధ్యాహ్న దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధికి ఐటిడిఏ సహకారం

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్



**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన మహిళలు సొసైటీగా ఏర్పడి సూక్ష్మ చిన్న తరహా పరిశ్రలు స్థాపించుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. మంగళవారం మొరంపల్లి బంజర్‌లోని ఎంఎస్ఎంఈ యూనిట్ పథకం ద్వారా జై జగదాంబ మేరమ్మ యాడి రెడిమేడ్ గవర్నమెంట్ మగ్గం కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 8 మంది మహిళలు సొసైటీ ఏర్పాటు చేసుకుని కుట్టు శిక్షణ తీసుకుని వివిధ రకాల డిజైనింగ్‌లో కుటుంబాలలోని సభ్యులకు పనికి వచ్చే బట్టలు ఎంబ్రాయిడరింగ్, జిగ్‌జాగ్, కుట్లు, అల్లికలు డిజైనింగ్, మగ్గం ద్వారా బట్టలు తయారు చేసి చుట్టుపక్కల గ్రామాలలో అమ్మకాలు జరిపి జీవనోపాధి పెంపొందించుకోవడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ పరిశ్రమ స్థాపించుకోవడానికి యూనిట్ కాస్ట్ రూ.27.70 లక్షలని, రూ.16,62,000 సబ్సీడీ లభించిందని, సెల్ఫ్ కంట్రిబ్యూషన్ 2,77వేలు కట్టామని, మిగతాది బ్యాంకు ద్వారా రుణం తీసుకుని ఈ పరిశ్రమ స్థాపించుకున్నామని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇంకెవరైనా గిరిజన మహిళలు మగ్గం వర్క్‌లో శిక్షణ తీసుకోవడానికి ముందుకు వస్తే తప్పకుండా శిక్షణ అందించి తప్పనిసరిగా సొంతంగా ఎంఎస్ఎంఎ యూనిట్ ద్వారా వారికి నచ్చిన పరిశ్రమలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్‌వో భాస్కర్, ఏపీఎం నాగార్జున, రామ్‌కుమార్, మగ్గం కేంద్రం యజమానురాలు, తానుభాయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని పరిక్షిద్దాం

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

బ్యాంక్‌కాలనీ, టిడిపి ఆఫీస్ ఆపోజిట్ కావ్యమట్టి వినాయకుల తయారీదారుడు దునుకు నర్సింహారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం బాధ్యతగా గత 12 సంవత్సరాల నుండి మట్టి విగ్రహాలే అమ్ముతున్నా... పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు పీవోపీ గణనాధులతో నీరు, వాతావరణం కలుషితం అవుతుందని కలకత్తా ఒండ్రు మట్టితో కలకత్తా కళాకారులుచే మట్టి గణపతి ప్రతిమలు తయారు చేపించి ఖమ్మంకు తీసుకొచ్చి గోదాంలో ఉంచి విక్రయిస్తున్నారని తెలిపాడు. చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం 5 ఇంచుల నుండి 9 అడుగుల వరకు గణనాధుని ప్రతిమలు ఉన్నాయని కావాల్సిన వారు ఈక్రింది నెంబరు 9703006981 సంప్రదించగలరని కోరారు.

## న్యాయవాదుల మృతికి బార్ సంతాపం

**ఖమ్మం లీగల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణంకు చెందిన సీనియర్ న్యాయవాదులు గండికోట చంద్రశేఖర్ శాస్త్రి, మహిళా న్యాయవాది కె.పద్మకుమారి మృతి చెందారు. వారి మృతికి ఖమ్మం బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్ బార్ కార్యవర్గం ఒరుగంటి శేషగిరిరావు, షేక్ లతీఫ్, ముచ్చా నాగేశ్వరరావు, ఇమ్మడి లక్ష్మీ నారాయణ, కొండపల్లి శ్రీనవాసచౌదరి, తెల్లాకుల రమేష్‌బాబు, జి.వి.లక్ష్మినారాయణ, పి.దానయ్య, ఆకుల శేఖర్‌బాబు, చింతల వెంకట్, సీనియర్, జూనియర్, న్యాయవాదులు తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

## అడవులు నరకడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

### - పోడు చేసుకుంటున్న గిరిజనులను ఎటువంటి ఇబ్బంది పెట్టొద్దు

### - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 :**



అడవులను నమ్ముకొని బ్రతికే గిరిజనులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దని అడవులను నరకడంవల్ల కలిగే నష్టాలను గిరిజనులకు పూర్తిగా అవగాహన కల్పించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మణుగూరు సబ్‌డివిజన్ ఫారెస్ట్‌శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం త్వరలోనే పోడు పట్టాలను అందజేస్తుందని అంతవరకు పోడు సాగుదారులను ఎలాంటి ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. తొలుత తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మణుగూరు డివిజన్ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పాయంను పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీవో, ఫారెస్ట్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అనుమతులు లేని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా వైద్యాధికారికి సామాజిక కార్యకర్త కర్నె రవి వినతి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 : మణుగూరు మండలంలో అనుమతులు లేని ఆస్పత్రులు, ల్యాబ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి మంగళవారం జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో యాజమాన్యాలు అధికఫీజులు వసూళుచేస్తున్నారని, ఫీజుల నియంత్రణకు చట్టపరమైన చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.



- అర్హులైన పేదలకు గృహజ్యోతి వర్తింపజేయాలి

పినపాక నియోజకవర్గంలో అర్హులైన ప్రజలందరికీ గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి మంగళవారం భద్రాచలం విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీరు జీవన్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్నా నెలకు 200యూనిట్లలోపే విద్యుత్ వినియోగిస్తున్నా పథకం అందనివారికి వర్తింప జేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## నాసర్‌పాషాకు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం సింగరేణి సేవాసమితి సభ్యులు, సామాజిక సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికైన ఎస్డీ నాసర్‌పాషాను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేపలచెరువును సందర్శించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 :



మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో చేపలచెరువును మంగళవారం భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందడమేకాక ప్రభుత్వం కల్పిస్తున్న చిన్నతరహా పరిశ్రమల్లో చేపలపెంపకంతో జీవనాధారం పెంపొందించుకొని పదిమంది ఉపాధి కల్పించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్వో భాస్కర్, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, రామ్‌కుమార్, సొసైటీ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం అభివృద్ధికి 15వేల రూపాయలు విరాళం

అశ్వాపురం,ఆగస్టు27,ప్రభాతవార్త.



భారజల కర్మాగారంలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న కుంట్ల ప్రతాప్‌రెడ్డి విజయలక్ష్మి దంపతుల కుమార్తె మధునికరెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం మణుగూరు మండలం సంతోష్‌నగర్‌లోని శ్రీ విద్యాభ్యాస ఎడ్యుకేషనల్ చారిటీ ట్రస్ట్ అనాధ ఆశ్రమంలో ఆమె భర్త భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారజల కర్మాగార ఎఐటియూసి యూనియన్ నాయకులు ఎం వెంకటరెడ్డి హాజరయ్యారు.ఆశ్రమంలో కేక్ కట్‌చేసి ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం నిర్వహించారు.ఆశ్రమం అభివృద్ధికి 15వేల రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు జగన్‌మోహన్‌రెడ్డి ఆశ్రమ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగులో ఇంటింటా ఫీవర్ సర్వే

అశ్వాపురం,ఆగస్టు27,ప్రభాతవార్త.



మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆదేశాలమేరకు సోమవారం సీనియర్ ఎఎన్ఎం లక్ష్మి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది మల్లెలమడుగులో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన సెంటర్లలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి హాజరైన రోగులకు బిపి షుగర్ టెస్టులు చేశారు.మలేరియా టైఫాయిడ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న రోగులకు మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రోగులకు వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని,డ్రైనేజీలో మురికినీరు నిల్వలేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఎన్ఎం భవాని, ఆశావర్కర్లు సుశీల భవాని రజిత సంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ డిపిఎంపై చర్యలు తీసుకోవాలని సిసిల నిరసన

అశ్వాపురం,ఆగస్టు27,ప్రభాతవార్త.

సెర్పస జిల్లా స్థాయి,ఉన్నతాధికారులకు తప్పుడు విచారణ నివేదికలు సమర్పించి,క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిపై వేధింపులకు పాల్పడుతున్న సెర్ప్ డిపిఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ,మంగళవారం తెలంగాణ గ్రామీణ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెర్ప్ ఎల్1,ఎల్2 ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న డిపిఎం రంగారావు అశ్వాపురం మండలంలో ఎంఎసిఎస్ యాక్ట్ 1995బైలాకు విరుద్ధంగా జరిగిన ఘటనపై విచారణచేసి వాస్తవ ఆధారాలను పరిగణలోకి తీసుకోకుండా తన ఇష్టానుసారంగా తప్పుడు నివేదికను సిఇఓ హైదరాబాద్‌కు అందజేశారన్నారు.మండల స్థాయి అధికారులకు వత్తాసు పలుకుతూ,సిసిలను తప్పుదోవ పట్టించి వేధించే డిపిఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 22న ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.డిఆర్‌డిఒ స్పందించి డిపిఎంపై చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో చట్టబద్దమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో సిసిలు రాధారెడ్డి కళావతి శోభారాణి తులసి రాంబాబు వెంకటలక్ష్మి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనిలో అవకవకలకు పాల్పడే అధికారులపై చర్యలు తీసుకోవాలి

చర్ల, ప్రభాతవార్త :




చర్ల మండలపరిధిలోని గొంపల్లి గ్రామ ప్రజలు గత కొంతకాలం క్రితం ఉపాధి హామీ పనిలో కష్టపడడం జరిగిందని, ఆ చేసిన కష్టానికి సంబంధించిన పైసలను వాళ్ళకు దక్కకుండా సంబంధిత అధికారులు సొమ్మును మొత్తం కాజేసి పక్కదోవ పట్టించారని, అలాంటి తప్పుడు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని మంగళవారం సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద పార్టీ ఆధ్వర్యంలో మండదల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాధిత ప్రజలతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ. సమస్యలపై స్థానిక సంబంధిత అధికారుల కార్యాలయాలను పీఏఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగిందని, స్థానిక సంబంధిత అధికారులు ఇట్టి సమస్యపై స్పందించి గ్రామాలలోకి వచ్చి ఉపాధి పనిలో జరిగిన అవకతవకల పట్ల ప్రజలకు జరిగిన నష్టం పట్లా సర్వే కూడా నిర్వహించడం జరిగిందని, ఆ సర్వేలో సంబంధిత అధికారులు తప్పు చేశారని నిర్ధారణ కావడంతో 15 రోజులలో వారిని సస్పెండ్ చేస్తాం బాధిత ప్రజలకు హహామీ ఇవ్వడంతో ఆందోళనలను జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బాధితులు నాగమణి, పున్నారావు, సూరమ్మ, మంగవేణి, నరసింహమూర్తి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలి

-పీడీఎస్‌యూ

చర్ల, ప్రభాతవార్త :




చర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులను విచక్షణ రహితంగా దండిస్తూ, అసభ్య పదజాలంతో మాట్లాడుతున్న లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగెల శివప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థులతో కలిసి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా శివప్రశాంత్ మాట్లాడుతూ .. సదరు లెక్చరర్‌ను ఇదేంటని విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు పత్రిక ప్రతినిధులు ప్రశ్నించగా దురుసుగా సమాదానం చెపుతున్నారని వాపోయారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా నోడల్ అధికారి సోమవారం కృష్ణాష్టమి అయినప్పటికి విద్యార్థులను పిలిపించుకుని విచారణ చేశానని, జిల్లా అధికారి చెపుతున్నారని, లెక్చరర్‌ను కాపాడుకోవడం కోసం సెలవు రోజు విచారణ చేయడం దుర్మార్గమని ఆరోపించారు. విద్యార్థులందరూ ఉన్నప్పుడు సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నాయకులు తెల్లం శరత్, ఆలం సంజు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మధిరరూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:



మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామానికి చెందిన ముగ్గురు బాధితులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేకమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆర్థికంగా వెసులుబాటును కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాల రామారావు, చిలివేరు బుచ్చిరామయ్య, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కోలా శంకర్రావ్, కోలా కృష్ణమూర్తి, కొట్టే గోపాలకృష్ణ, చిలివేరు శాంతయ్య పాల్గొన్నారు.

## శ్రీనిధి కళాశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మధిరరూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:



మధిరలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అనిల్‌కుమార్‌నెహ్రూ మాట్లాడుతూ ఉత్తరభారతదేశంలో దీన్ని దహిహండీ అని పలుస్తారని, ఇంటింటికి వెళ్లి మట్టికుండలో పెరుగు, పాలు సేకరించి



దాన్ని ఉట్టిలో పెట్టి ఆతర్వాత పొడవైన తాడుతో కట్టి కిందకు, పైకి లాగుతూ ఉంటే ఆఉట్టిని పగులగొట్టడానికి వేరొకరు ప్రయత్నం చేస్తుంటారని తెలిపారు. ఈ సంబరం అందరిలోనూ ఆనందాన్ని నింపుతుందని పెద్దలు భావిస్తుంటారని తెలిపారు. అనంతరం శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, డిగ్రీ కళాశాల ఏవో సాంబ, వైస్‌ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వనంవారి కృష్ణాపురంలో బోనమెత్తిన మహిళలు

ముదిగొండ ఆగస్టు 26, ప్రభాతవార్త :

ముదిగొండ మండలం వనంవారి కృష్ణాపురంలో బోనమెత్తిన మహిళలు సందడి చేసి పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్తులు బోనాల పండగను ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, మాజీ ఎంపిటీసీ వెంకటయ్య, కర్లపుడి దాయాదు, చాగంటి శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## అంగరంగవైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

చింతకాని ప్రభాతవార్త



చింతకాని మండల పరిధిలో నేరడ గ్రామంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యాదవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కట్టి దాన్ని పగుల గొడుతూ పరవశించి పోయారు. అంతేకాకుండా పొడవాటి స్థంబం ఏర్పాటు చేసి దాని చుట్టూతా



బంకమన్ను పేర్చి స్థంబ ఎక్కే కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో ఏండ్ల నుండి వస్తున్న ఆనవాయితి ప్రకారం ఈ పండుగను ప్రశాంత వాత వారణంలో నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని యాదవ కమిటీ సంతోషం వ్యక్తం చేసింది. అనంతరం గ్రామంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాటిరాల మహేష్(బాబీ),వేణు, వెంకట్రావు, కంచం శివకృష్ణ,చెవుల తిరుపతిరావు, బి.రాజు, కే. నాగేశ్వర్‌రావు, చెవుల ఉపేందర్‌రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురంలో దొంగతనం కేసు నమోదు

ముదిగొండ ఆగస్టు 26, ప్రభాతవార్త :

తన కూతురు వివాహం సందర్భంగా కొనుగోలు చేసి ఇంటిముందు కట్టేసి ఉన్న మేకపోతు, గొర్రెపొట్టేళ్లను రాత్రివేళ దొంగలు దొంగిలించిన సంఘటనపై సోమవారం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని బాణాపురం గ్రామానికి చెందిన వత్స్యవాయి దేవేందర్ రు.80 వేలు ఖర్చుపెట్టి ఒక మేకపోతు, రెండు గొర్రెపొట్టేళ్ల ను కొనుగోలు చేయడం జరిగింది. త్వరలో తన కూతురు వివాహాన్ని దృష్టిలో పెట్టుకొని వీటిని వినియోగించాల్సిన తరుణంలో వీటిని దొంగలు దోచుకువెళ్లడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముదిగొండ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

సారపాక, ప్రభాతవార్త :




సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థలో కిడ్స్ ప్లే స్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులు కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని బ్రిలియంట్ ఉపాధ్యాయులు ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలతో చూపరులను ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రిలియంట్ విద్యాసంస్థల అదినేత బీఎస్ఆర్ అమ్మవారికి పూలమాలలు వేసి అనంతరం సాంప్రదాయ బద్ధంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజంలో నేటి కాలంలో విద్యార్థుల్లో దైవత్వాన్ని నింపడం, మన యొక్క బాధ్యత, మన దేశ సంప్రదాయాలను పిల్లలకు గుర్తు చేసేందుకు ఇలాంటికార్యక్రమాలు వారిలో ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరిపై ఒకరు పోటీతో ఉట్టి కొట్టి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎస్ఆర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## పిడిఎస్‌యు నేత ముత్యం మరణం తీరని నష్టం

ఇల్లెందు, ఆగస్టు 26,ప్రభాతవార్త:



పిడిఎస్‌యు ఉమ్మడి రాష్ట్ర మాజీ నాయకులు, రచయిత డాక్టర్ ముత్యం ఈ నెల 20వ తేదిన చనిపోయారని, ఆయన మరణం విప్లవ ఉద్యమానికి తీరని నష్టమని ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముత్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ముత్యం 80వ దశకంలో ప్రగతిశీల రాజకీయాలకు ఆకర్షితుడై పిడిఎస్‌యులో క్రియాశీలక పాత్ర పోషించాడని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికై విద్యార్థుల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడాడని గుర్తు చేశారు. ప్రజల విముక్తి కోసం నిరంతరం పనిచేసిన ముత్యం ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఏ.మహేందర్, సాయి, లక్ష్మణ్, పెద్దబోయిన వెంకటేష్ తదితరులున్నారు.

## హైడ్రాను గ్రామాలకు విస్తరించాలి : ముద్రగడ వంశీ

ఇల్లెందు, ఆగస్టు 26,ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలు, నాళాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన భవనాలను కూల్చివేస్తున్న హైడ్రా పనులను పట్టణాలు, గ్రామాలు, జిల్లా కేంద్రాలకు విస్తరించాలని టిడిపి ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా అక్రమాలకు పాల్పడిన వారి నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

## డిజెలకు అనుమతి లేదు: డిఎస్‌పి చంద్రబాను

ఇల్లెందు, ఆగస్టు 26,ప్రభాతవార్త:

గణేష్ పూజల్లో, దసరా దేవి నవరాత్రి వేడుకల్లో డిజెలకు అనుమతి లేదని డిఎస్‌పి చంద్రబాను తెలిపారు. సోమవారం డిజె నిర్వాహకులతో ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డిజె నిర్వాహణలకి ఎటువంటి అనుమతి లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిజె నిర్వాహకులతోపాటు ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు ఉన్నారు.



# నిందితులను కఠినంగా శిక్షించాలి

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిని అత్యాచారం, హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రేపిస్టుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకురాలు ఎం జ్యోతి మాట్లాడుతూ ఎన్నో కఠినమైన చట్టాలు తీసుకొచ్చినప్పటికి మహిళలు చిన్న పిల్లలు నడివయస్కులు అనేటటువంటి తేడా లేకుండా ఘోరమైన పద్ధతిలో అత్యాచారాలు, హత్యలు నిత్యం జరుగుతున్నాయన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా నేరస్థులని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు రామలక్ష్మి, వెంకటమ్మ, జయ, సుజాత, అనసూయ, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, పిట్టల అర్జునరావు, కొప్పుల శ్రీను తదితరులు




పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



# కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలు

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**

కార్మిక చట్టాలను అనేక యాజమాన్యాలు ఉల్లంఘిస్తున్నాయని ఏ రంగంలోనూ కనీస వేతనాలు అమలు చేయడం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి పేర్కొన్నారు. మండలంలోని మందలపల్లి సిఐటియు కార్యాలయంలో మద్యాహ్నాభోజన కార్మిక సంఘ జరిగిన మండల స్థాయి శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలని ఈ చట్టాలు కార్మికులకు కొంత ఉపశమనం కలిగిస్తున్నాయని అన్నారు. వీటిని పూర్తిగా మార్చి యాజమాన్య వర్గాల ముందు కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి 44 కార్మిక చట్టాలను సవరించి లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. ఐక్యంగా ఉద్యమించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జి పద్మ, పిట్టల అర్జున్, ఈశ్వరమ్మ, చాపా కుమారి,




సుజాతత, సత్యవతి, కొప్పుల శ్రీను, శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో కృష్ణాష్టమి వేడుకలు

**దమ్మపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు వీధులలో, పలు గ్రామాల్లో యువత ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కన్నులపండువగా జరిపారు. రంగు కాగితాలు, మామిడి తోరణాలతో అలంకరించగా ఉట్టికొట్టేందుకు యువత ఉత్సాహం చూపారు. అదే విధంగా పలు పాఠశాలలో శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. ఉట్టి కొట్టిన వారికి ఆయా సంఘాల బాధ్యులు బహుమతులు అందజేశారు.

# రుణమాఫీపై మంత్రుల ప్రకటనలతో గందరగోళం

## 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**కారేపల్లి, ఆగస్టు 26,, ప్రభాతవార్త :**

రైతు రుణమాఫీ పై రాష్ట్ర మంత్రులు రోజుకో ప్రకటనలతో రైతులలో గందరగోళం పుట్టిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం కారేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావులు సోమవారం విమర్శించారు. కారేపల్లిలో విలేఖరులతో మాట్లాడుతూ.... రూ. 2లక్షలు మాఫీని ఆగస్టు 15లోపు పూర్తి చేస్తానని వాగ్దానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు 40శాతం మాత్రమే పూర్తి చేయగలిగారన్నారు. ఇచ్చిన హామీలకు కొర్రిలుపెడుతూ, కాలయాపన చేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ కోసం పంటల పెట్టుబడికి ఇచ్చే రైతు భరోసా ఖరీఫ్ సగం అయినా ఇవ్వకపోవటం ప్రభ/త్వ వైఫల్యమేనన్నారు. పట్టాదారు పాస్ బుక్‌తో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని రూ. 2లక్షలపైన ఉన్న అప్పును సైతం షరతులు లేకుండా అమలు చేయాలన్నారు. రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో నెం. 567ను సవరించాలని డిమా ఒడ్ చేశారు. రుణమాఫీకి తుది గడువు ప్రకటించి రైతు లకు బ్యాంకులో ఉన్న రుణాలు మాఫీ చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్



బానోత్ బన్సీలాల్, రైతు సంఘం నాయకులు దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, వల్లబినేని మురళి, పండగ కొండయ్య, బజెడ్ల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో
# ఎమ్మెల్యే జారె పర్యటన

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు(మంగళవారం) మండలంలో పర్యటించ నున్నారు. ఈ మేరకు మండలంలోని లబ్ధి దారులకు మంజూరి కాబడిన 2వ విడత కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా నేరుగా లబ్దిదారుల గృహాలకు వెళ్ళి జారె అందించనున్నారు.

## వాసవి దేవాలయంలో
# కృష్ణాష్టమి వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు గోపిక, శ్రీ కృష్ణుడి వేష ధారణలతో దేవాలయానికి చేరుకొని శ్రీ కృష్ణుడి పాటలతో ఆడిపాడారు. దీంతో ఆలయం శ్రీ కృష్ణమయం అయింది. అనంతరం చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమం జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా స్థానిక శ్రీ గౌతమి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఆకట్టుకునే విధంగా శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలతో అలరించారు. సాంప్రదాయ నృత్యాలతో పాటలతో వేడుకలను ఘనంగా జరిపారు.

# 80క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :**



సింగరేణి మండలం గుంపెళ్ళ గూడెం గ్రామ పంచాయితీ పాత చిన్నంగర గడ్డ వద్ద సోమ వారం సాయం కాలం ఒక ఇంట్లో నిల్ల ఉంచిన బియ్యాన్ని టాస్క్‌పోర్స్ కారేపల్లి లోకల్ పోలీస్ ఆధ్వర్యంలో 160బస్తాల బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ కారేపల్లి లోకల్ పోలీస్ ఆధ్వర్యంలో 160బస్తాల బియ్యాన్ని సుమారు 80క్వింటాల పీడీఎఫ్ పెట్టుకొని సీజ్ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసి రేషన్ బియ్యాఇన్న సమీప గ్రామాల్లో తక్కువ ధరకు సేకరించి ఒకచోట నిల్వ ఉంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా దీనికి సంబంధించి బత్తుల సంతోష్, ఆవుల సంపత్, బత్తుల రాజు, బత్తుల నవీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి పోలీసులు తెలిపారు.



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామంలో సోమవారం వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ ఆదేశాల మేరకు మంజూరైన సీఎంఆర్‌ఎస్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కర్నాటి తిరుపతమ్మ, సాయిని రాంబాబు, ఆళ్ళ శ్రీనివాస్‌రావులకు రూ. 73,000లు విలువ గల సీఎం రిలీఫన ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్ళి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గమిడి నర్సింహారావు, వడ్డే అనంతరామయ్య అందజేశారు. అనంతరం లబ్దిదారులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



**వైరా, ఆగస్ట్27,ప్రభాతవార్త:** కాకతీయ కమ్యూనిటీ ఫౌడేషన్ హైదరాబాద్, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమ్మజన సేవా సమితి వైరా బోడేపూడి వైద్యశిబిరం వారి ఆధ్వర్యంలో ఈ నెల30వ తారీఖన బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్‌టిట్యూషన్ వారిచే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయనుందని, దీనికి సంబంధించి మంగళవారం కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో కరపత్రం రిలీజ్ చేయడంతో పాటుగా ఈకార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కమ్మజన సేవా సమితి అధ్యక్షులు చింతనిప్పు వెంకటయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కర్నాటి హనుమంతరావు, సూర్యదేవర శ్రీధర్, లగడపాటి ప్రభాకర్, చింతనిప్పు రాంబాబు, కొమ్మినేని అశోక్, ఏనుగు హనుమంతరావు, పరుచూరి రాము తదితరులు పాల్గొన్నారు.




## హిందూ దేవాలయ నిర్మాణానికి ముస్లీం నాయకుని వితరణ



**కారేపలి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** కారేపల్లి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మాణం తలపెట్టిన మద్విరాట్ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి (హిందూ) దేవాలయానికి బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ (ముస్లీం) నాయకులు ఎస్కే గౌసుద్దీన్ మంగళవారం రూ. 10,116 లు వితరణగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేవారు తాను ఒక ముస్లిం నాయకుడు అయి ఉండి, సర్వ మతాలు సమానమే అనే ధర్మాన్ని పాటించి, మంచి మనసుతో హిందూ దేవాలయ నిర్మాణానికి తన వంతుగా సహకరించిన గౌసుద్దీన్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పిఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయరంగంలో గౌసుద్దీన్ మున్ముందు గొప్పగా రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అదేవిధంగా పేదలకు ఆపన్న హస్తం అందించాలని, ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యా అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ వీరబ్రహ్మేంద్రస్వామిని వేడుకుంటున్నట్లు ఆలయ కమిటీ సబ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి రామ్మూర్తి ఏ వెంకటాచారి కోటా చారి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్



**కారేపల్లి, ఆగస్టు 27,, ప్రభాతవార్త:** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బసింరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్ మాట్లాడుతూ 1976లో అక్రమంగా ఎస్టీ జాబితాలోకి వచ్చిన లంబాడాలను తొలగించాలని అన్నారు. వీటిపై పలు రకాల డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని కోరారు లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించి గిరిజన ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలనీ జీవో నెంబర్ 3నీ కొనసాగించాలనీ అన్నారరు ఐటీడీఏ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులు భర్తి చేసి, గిరిజన బెటాలియన్ నియామకాలు చేపట్టాలనీ, 29 శాఖలలోని జివోలను జీవో నెంబర్ 3 కి అనుగుణంగా చట్టం చేయాలనీ డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు పొదెం నాగేశ్వరరావు, కారదల్లి ఈసం భాస్కర్, ఈ సాల వెంకన్న, మోకాళ్ళ రమేష్, పట్టం నాశేశన్వరరావు, ఏఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి గలిగ జయమ్మ, ఆదివాని మహిళ నాయకురాలు జోగ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు లేక అవస్థ పడుతున్న సోలార్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు

**కారేపల్లి, ఆగస్టు 27,, ప్రభాతవార్త :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల సింగరేణి కంపెనీ సోలార్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి రెండు నెలలకు పైగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని నిరసిస్తూ మంగళవారం సోలార్ ప్లాంట్ గేట్ ముందు నిరసన తెలిపారు ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్‌గా గత ఎనిమిది నెలలుగా పని చేస్తున్నా మని జూన్ జూలై నెల యొక్క జీతాలు పెండింగ్ ఉన్నాయన్నారు యాజమాన్యం ఎన్నోసార్లు క్లియర్ చేస్తామని చెప్తున్నారు కానీ దీనిపై గట్టి నిర్ణయం తీసుకోవట్లేదని కార్మికులందరూ జీతాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయాన్ని గత రెండు నెలలుగా యాజమాన్యానికి విన్నపిస్తున్న సమాధానాలు ఇచ్చి పంపిస్తా ఉన్నారు. కానీ ఇప్పటిదాకా జీతాలు అనేది రాలేదన్నారు ఇట్టి విషయంపై సోమవారం సైట్ ఇంచార్జ్బర్ సాయి తో మాట్లాడటం జరిగింది వారు తేదీ 27.08.2024కు ఫైనల్ గడువు అని చెప్పినట్లు తెలిపారు ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న చెప్పినట్లు తెలిపారు ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న సుమారు మూడు నెలల జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనిసోలలార్ సెక్యూరిటీ గార్డ్స్ కోరుతున్నారు.




## మోడల్ స్కూల్‌ను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్



**కారేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారేపల్లిలో గల ఆదర్శ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు బోధిస్తున్న అంశాలను తరగతి గదులలో పరిశీలించి తగు సూచనలు చేశారు. పాఠశాలకు సంబంధించి లైబ్రరీ ల్యాబ్స్ విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం చూశారు. విద్యార్థులను అడిగి భోజన సౌకర్యాలఉు ఏలా ఉన్నాయనిఆరా తీశారు. అదే విధంగా పాఠశాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బందిపై ఉందని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలోమొక్కలను నాటారు. పాఠశాల పని పటన్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# కష్టపడితేనే ఫలితం దక్కుతుంది


### సన్మాన గ్రహిత శంకర్ ను సన్మానించిన ఐలయ్య వీరన్న



**కారేపల్లి, ఆగస్టై 27, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన చెందిన ఆధర్లను సోమవారం హైదరాబాద్ లో రవీంద్ర భారతి స్టేడియంలో మదర్ తెరిసా న్యూలైఫ్ దియోలాజికల్ యూనివర్సిటీ వారి బ్రదర్ జోసెఫ్ పాలంగి చేతులమీదుగా అవార్డు అందుకోన్న విషయం మనందరికీ తెలిసిందే మంగళవారం సొసైటీ డైరెక్టర్ టెంపుల్ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల నాయకులు అజ్మీరా వీరన్నలు పాల్గొని ఆదర్ల శంకర్ సతీమణి దేవకరుణను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద కుటుంబంలో పుట్టి పేదలకు సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో తను చేసినటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే తను పడిన శ్రమకు మధర్ తెరిసా గోల్డ్ మెడల్ అవారఉ్డ రావడం మండలానికి ఎంతో గర్వకారణమన్నారు. తను ఎక్కడున్నా ఏ 10మంది కూడిన ఆరోగ్యపరమైనటువంటి సూక్తులు తెలుపుతూ చెడు దురాలవాటన్లకు పాటుపడకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని నడవాలని, యువతకు, ప్రజలకు వివరించేవారన్నారు. తను పడిన శ్రమ ద్వారా కారేపల్లికే ఒక గొప్ప పేరు రావడం గర్వకారణమని ప్రజలు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దేవుని కృప తనపై తన కుటుంబంపై ఉండి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రాము, నాగి, సుధాకర్, ఆదర్ల గోవిందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## బాణోతు శ్రీను సెమినా దంపతులకు కాంగ్రెస్ నాయకులు నివాళి

**కారేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** కారేపల్లి మండలం బస్వాపురంలో బానోతు శ్రీను, సెమినా దంపతులు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. మంగళవారం జరిగిన వారి దశదినకర్మకు కాంగ్రెస్ నాయకులు హాజరై ఆ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, డోడ సెట్రాం, నాగండ్ల జగన్, డేగల ఉపేందర్, వీరు నాయక్, ఎం మల్లేష్, సకృనాయక్, సక్రు తదితరు లు పాల్గొన్నారు.





## విశ్వనాదపల్లిలో పట్టపగలే చోరీ

### 5 తులాల బంగారం మాయం

**విచారణ చేపట్టిన కారేపల్లి సీఐ, ఎస్సై**

**కారేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలో మంగళవారం పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో బీరఉవాను పగలగొట్టి 5తులాల బంగారం తీసుకెళ్ళారు. విశ్వనాథపల్లి గ్రామం పాత గ్రామ పంచాయితీ కార్యాలయ సమీపంలోని దమ్మలపాటి రాంబాబు ఇంట్లో ఎవ్వరూ లేనని సమయాన్ని గమనించిన దొంగలు పట్టపగలు ఇంట్లోకి చొరబడి బీరువా తాళాలు పగలగొట్టి సుమారు 5 తులాల బంగారాన్ని ఎత్తుకు వెళ్ళారని రాంబాబు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై కారేపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా కారేపల్లి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం సంఘటన స్థలానికి వచ్చి బీరువా పరిసరాలను పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించచి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

# పుల్లయ్య బంజర్‌లో "ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు"

కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త





మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామ పంచాయతీలో గల వైఎస్ఆర్ సెంటర్లో అన్నదాతల ఆవేదనపై మంగళవారం రైతు రచ్చబండ కార్యక్రమం బుర్రి వెంకట రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామి ఇచ్చిన ప్రతి రైతుకు రెండు లక్షల ఋణమాఫీ సహజ సిద్దంగా జరగాలని అన్నారు. రుణమాఫీ అని, ఉచిత బస్సులను పెట్టి బస్సులను తగ్గించి, మహిళలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రైతు భరోసా లేకుండా పోయిందన్నారు. రూ. 500లకే గ్యాస్ అలాగే ఆగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆమనిగంటి కృష్ణమోహన్, కల్లూరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆనంగి నరసింహారావు, గ్రామ పెద్దలు వాసిని కిషోర్, వంగల శ్రీనివాసరావు, కురువెళ్ళ కృష్ణమాచారి, రంగు రవి, పసుపులేటి సుబ్బారావు, నున్నా నరసింహారావు, బుర్రి కృష్ణయ్య, రాజబంటి శ్రీనివాసరావు, గంగవరపు లక్ష్మణరావు, నీలం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిశువును విక్రయించారనే అభియోగంపై ప్రాథమిక విచారణ

కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త



మండల పరిధిలోని మర్లపాడు గ్రామం నందు శిశువును విక్రయించారనే విషయంపై గ్రామానికి చెందిన బాల సుందరరావు అనే వ్యక్తి మీద వచ్చిన అభియోగంపై మంగళవారం ఐసిడిఎస్ సిడిపిఓ, ఏసిడిపిఓ, సూపర్‌వైజర్లు కలిసి ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సదరు శిశువును కూడా మేము తెచ్చుకోలేదని వ్రాతపూర్వకంగా రాసి కుటుంబ సభ్యుల సమక్షంలో సిడిపిఓకు వ్రాసి ఇచ్చారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఆరోగ్యలక్ష్మి భోజనం గురించి తల్లులకు అవగాహన, పూర్వ ప్రాథమిక విద్యగురించి తెలిపి టీచర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి, ఏసిడిపిఓ రత్తమ్మ, సూపర్‌వైజర్లు వెంకటమ్మ, టీచర్లు పుష్పలత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అడవిబోడిమల్లె గ్రామంలో ఆరోగ్య శిబిరం

కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని అడవిబోడిమల్లె గ్రామంలో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన ప్రజలకు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఇంటి లోపల పాత టైర్లు, జాడీలు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ సీసాలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి అక్కడ దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉన్నందున కావున అట్టి వాటిని ఎప్పుటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. ఎవరికైనా జ్వరం, తలనొప్పి, కీళ్ళ నొప్పులు మొదలైనవి ఉంటే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్స పొందాలని వైద్యాధికారి డాక్టర్ న్యవకాంత్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీజన్య, హెచ్ఎస్ రామారావు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దుల వైద్య శిబిరం

పెనుబల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త



ఆయుష్ గవర్నమెంట్ ఆసుపత్రి పెనుబల్లి ఆధ్వర్యంలో మంగళవారం వృద్దుల వైద్యశిబిరం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం, లయన్స్ క్లబ్ అభయ ఆంజనేయస్వామి క్లబ్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్రాంత సంఘం అధ్యక్షులు టివి. రామారావు, కార్యదర్శి టి. రాజేశ్వరరావు, షేక్ ముస్తాఫా, బాబూరావు, లయన్స్ క్లబ్ సత్యనారాయణ, సుబ్బారావు, సలామ్ పాల్గొన్నారు. ఈ క్యాంప్‌లో 148 మందికి ఉచితంగా మందులు సరఫరా చేశారు. పెనుబల్లి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావు నిర్వహించిన ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరెండెంట్ కిరణ్, డాక్టర్ శ్రీనివాసరావు, డిపిఎం బాబు నాయక్, సిబ్బంది నారాయణమ్మ, అఖిల, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓలో సభ్యులుగా చేరి యూనియన్‌ను బలోపేతం చేసుకోండి

తల్లాడ, ఆగస్టు 27, ప్రభాతవార్త



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అడాక్ కమిటి నాయకులు మంగళవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు టిఎన్‌జిఓ సభ్యత్వ నమోదు కోసం రావడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం టిఎన్‌జిఓలో సభ్యులుగా చేరి యూనియన్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు పుస్తకాలను పెద్ద పుల్లయ్యకు, అడహక్ కమిటి జిల్లా కన్వీనర్ కె. శ్రీనివాస్, సభ్యులు జయపాల్, దుర్గా ప్రసాద్, ఆయుష్ ప్రకాష్, పెద్దినేని రాధాకృష్ణ, ఎర్ర శ్రీకాంత్ తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి రంగారావు, వ్యవసా విస్తరణ అధికారులు నరేష్, సాయికుమార్, శివకుమార్, త్రివేణి, వైద్య సిబ్బంది మధురిమ, కుమారి, త్రివేణి, రాంబాయి పాల్గొన్నారు.




## ఆన్‌లైన్ గేమ్ మోసంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

పెనుబల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన నరుకుళ్ళ అమరేంద్ర అనే వ్యక్తి డైమండ్ ఎక్స్ఛేంజ్ ఆన్‌లైన్ గేమ్‌లో ఆడితే రెట్టింపు డబ్బులు వస్తాయని తన వాట్సాన్ నెంబర్‌కు ఒక మెస్సేజ్ వచ్చింది. అందుకు రూ. 50 వేలు డిపాజిట్ చేయాలని ఉండగా అమరేంద్ర అట్టి మెస్సేజ్‌ను నమ్మి తన ఫోన్ పే నుండి 9680631095 అనే నెంబర్‌కు రూ. 50 వేలు ఫోన్ పే డిపాజిట్ చేసి ఆన్‌లైన్ గేమ్ ఆడటానికి ప్రయత్నించగా రూ. 5 వేలు సదరు ఆన్‌లైన్ గేమ్ నిర్వాహకులు డెబిట్ చేశారు. అమరేంద్ర వారికి వాట్సాప్ ద్వారా కాల్ చేసి వివరాలు తెలుసుకోగా ఇంకా డబ్బులు కట్టాలి లేకపోతే నీ డబ్బులు రావని బ్లాక్‌మెయిల్ చేసి బెదిరించారని సదరు అమరేంద్ర మోసపోయినట్లు గ్రహించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## OI 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో జరపాలి




దమ్మపేట రూరల్ ,ఆగష్టు 27 ప్రభాతవార్త :

ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల రుణమాఫీని ఏకకకాలంలో చేయాలని, బ్యాంకులలో ఎటువంటి నిబంధనలు పెట్టకుండా బ్యాంకులో అప్పున్న ప్రతి రైతుకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రేషన్‌కార్డుతో పాటుగా,పట్టాదారు పుస్తకం ఉండాలనే నిబంధనలతో దాదాపుగా 60 శాతం రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల లో ఇచ్చిన హామీ ప్రకారం ఒకే దఫాలో రుణమాఫీ చేయకుండా వివిద కుంటిసాకులు చూపుతూ రైతులకు రుణమాఫీ జరగకుండా నిరాశకు గురిచేశారని అన్నారు. ఒక వైపు రైతుబంధు లేక, మరొక వైపు రైతుభరోసా లేక రైతులు అనేక ఆర్ధిక ఇబ్బంధులు పడుతున్నారని ఆవేధన చెందారు. రైతువేధికలంటూ, వ్యవసాయశాఖాధికారులంటూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప కాంగ్రెస్ పాలనలో రైతులకు ఒరిగిందేమీలేదన్నారు. 10రోజులలో రైతులకు న్యాయం చేయని పక్షంలో మండలంలోని రైతులందరితో రోడ్డుపై ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు,మోరంపూడి కేశవరావు,సూర్యనారాయణ,యంద్రాతి అప్పారావు,రామ్మోహనరావు,రావుల శోభన్‌బాబు,కొలికి పోగు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## మధు కుటుంబానికి పరామర్శ

నూతనకల్,27ఆగష్టు,ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన దూదిగా మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తోణుకునూరి సైదులు గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధు కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ టీచర్స్ షాబుద్దీన్, శ్రీశైలం, కుంట పవన్‌రెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ క్లబ్‌లకు అవార్డులు అందచేసిని జోన్ చైర్మన్ కొత్తా రమేష్



**నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టిన వాసవి క్లబ్‌లకు ఉత్తమ క్లబ్ అవార్డులను వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్తా రమేష్, శారద దంపతులు ప్రధానం చేసారు. వాసవి క్లబ్ కపుల్స్ నేలకొండపల్లి, వాసవి క్లబ్ 2020 నేలకొండపల్లి క్లబ్‌లు ఇప్పటి వరకు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయా క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు మాటూరి శేషగిరిరావు, గెల్లా శ్రీధర్, గెల్లా సత్యనారాయణ, గెల్లా మధు, గెల్లా శ్రీనివాసరావు, కర్లపాటి భాస్కరరావులను వారు అభినందించి అవార్డులను అందచేసారు. ఇటీవల నేలకొండపల్లి లేని వాసవి భవన్ నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి106ఏ రీజియన్ టు జోన్ 1జోన్ సోషల్ సమావేశం జోన్ చైర్మన్ కొత్తా రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అలాగే, డిస్ట్రిక్ వి106ఏ రీజియన్ 11జోన్ 111 జోన్ సోషల్ సమావేశం పబ్లిక్ ప్రాసిక్యూటర్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ విఎన్ సిల్వర్ స్టార్ కేసీజీఎఫ్ కొత్తా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వాసవి క్లబ్ 2023 నేలకొండపల్లి సేవలను గుర్తించి ఆక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారిగా ఉన్న గెల్లా రామకృష్ణ, పసుమర్తి శ్రీనివాస్, గెల్లా వెంకటరమణలకు బెస్ట్ అవార్డులను జోన్ చైర్మన్ కొత్తా వెంకటేశ్వరరావు అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు కడవెండి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ పోలిశెట్టి శివకుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దారా నరసింహారావు, దారా మల్లికార్జునరావు, వాసవి క్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన గోపాల్‌రెడ్డి

**బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కంచనపల్లి బిక్షపతి కుటుంబాన్ని టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. బిక్షపతి మృతి బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా తమవంతుగా ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు గట్టిగప్పుల నారాయణరెడ్డి, దొడ్ల వేణు, మాలోత్ బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావాహుల ఎదురుచూపు గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం

**కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలంలో గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. గత ఫిబ్రవరి నెలలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియగా నాటి నుంచి గ్రామ పంచాయితీల పరిపాలన ప్రత్యేక అధికారుల చేతిలోకి వెళ్ళింది. లోకసభ ఎన్నికలు పూర్తి కాగానే పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుందని అందరూ ఊహించారు. అయితే బీసీ జనాభా బీసీ గణన పూర్తయిన తర్వాతే ఎన్నికల నిర్వహిస్తారని సంకేతాలు రావడంతో ఆశావాహుల ఆశలపై నీళ్ళు చల్లినట్లైంది.

## రైతులకు రైతు భరోసా ఎప్పుడో...?

**కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలంలో మరో నెలలో వానాకాలం పంటల సీజన్ ముగుస్తుండటంతో రైతు భరోసా ఇంకెప్పుడిస్తారని రైతన్నలు ప్రభుత్వం వైపు ధీనంగా చూస్తున్నారు. ఎకరానికి రూ.7,500లు చొప్పున 2 సీజన్లకు కలిపి రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలలో హామీ ఇచ్చింది. ఇందుకు 5 లేదా 10 ఎకరాలకు సీలింగ్ విధించాలని ప్రభుత్వం చూస్తోంది.

## మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడుగా ఇమ్మానుయేల్

**పెన్‌పహాడ్,26ఆగష్టు,ప్రభాతవార్త:**
పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ అధ్యక్షతన సోమవారం మండల పరిధిలోని అనంతారంలో గల క్రీస్తు ప్రేమ మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## బాధిత కుటుంబానికి మైనార్టీ నేత చేయూత

**కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన కారేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన చింతల చిన్న శ్రీను భార్య చింతల వజ్రమ్మ గత సంవత్సరం నుండి వెన్నుపూస వ్యాధితో బాధపడుతోంది. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీను ఆమెకు వైద్యం ఖర్చుకు స్తోమత లేక బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ సోమవారం బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ ఎండి ఖలియుల్లాఖాన్, ఆదర్ల రామారావు, మేస్త్రివి ఉపేందర్, గజ్జల శ్రీనివాసరావు, చింతల శ్రీను, రాములు, కగగాని బాలకృష్ణ, ఎరగడ్డి ఉపేందర్, కాకాటి వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**కారేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త :**
ఆర్థిక కుటుంబ సమస్యలతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..... మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఎల్లబోయిన అన్వేష్ దొర (32) తండ్రి 2 సంవత్సరాల క్రితం మరణించారు. దీంతో పాటుగా భార్య, భర్తల మధ్య చిన్న తగాదా రావడంతో అన్వేష్ తన భార్యకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోమద్యానికి అలవాటు పడిన అన్వేష్ మనస్థాపానికి గురై



సోమవారం ఇంల్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకున్నాడు. ఇది గమణించిన తల్లి రాంబాబు ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించగా మార్గమధ్యలోనే మృతి చెందారు. తల్లి రాంబాబు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని కారేపల్లి ఎస్సై రాజారాం ఆదేశాలతో సిబ్బంది సందర్శించి పంచనామా నిర్వహించారు. అనంతరం అన్వేష్ తండ్రి 2 సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతి చెందడంతో అందుకు సంబందించి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్ధిక సహాయం కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా రాకపోవడంతో మనస్థాపం చెంది మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు చర్చించుకుంటున్నారు.




## బౌద్ధస్థూపం సోయగాలు పర్యాటక అద్భుతం

**నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



సాయంత్రం సంధ్యా సమయంలో పడమటి దిక్కుకు ఒరిగిపోతున్న సూర్యడు వెదజల్లుతున్న లేత బంగారు కిరణాలతో నేలకొండపల్లి వద్ద గల ప్రముఖ పర్యాటక కేంద్రమైన బౌద్ధస్థూపం సోయగాలు మనోహరంగా కన్పిస్తూ పర్యాటకులను, ప్రజలను అమితంగా ఆకర్షిస్తుండటంతో అద్భుత దృశ్యంగా సోమవారం స్థానిక 'ప్రభాతవార్త' కెమేరాకు చిక్కింది.

## కూకట్ల నారాయణ మృత దేహాంకు నివాళ్లు అర్పించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

**కామేపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో కూకట్ల నారాయణ (90) సోమవారం మృతి చెందటంతో మృతదేహంపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారాయణ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కౌండిన్య గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా చింతలపాటి రవి

**మోతె,26ఆగష్టు,ప్రభాతవార్త:**
కౌండిన్య గౌడ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామానికి చెందిన చింతలపాటి రవిని నియమిస్తూ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ,ప్రముఖ న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సమాజానికి మేలు జరిగే పనులు చేయాలని సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. చింతలపాటి రవి మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి ,సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు, సంక్షేమం కోసం ,సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్యశిబిరాలను నిర్వహించాలి : కలెక్టర్ జితేశ్ వి పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు27 – ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యశిబిరాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు పట్టణ, గ్రామాల పరిధిలో వైద్యశిబిరాలను నిర్వహించి జ్వరపీడితులను గుర్తించి ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి తక్షణ వైద్యాన్ని అందించాలన్నారు. ఆస్పత్రుల్లో సీజేరియన్ ఆపరేషన్లను తగ్గించి, సాధారణ కాన్పులను ప్రోత్సహించాలన్నారు. తక్కువ బరువు కలిగిన పిల్లలను గుర్తించి వారికి పోషకాహారాన్ని అందించాలన్నారు. పాఠశాలల్లో 6ఓషద మొక్కలు ( మెడికల్ ప్లాంట్స్ )ను నాటి, సంరక్షించాలన్నారు. పాఠశాల చిన్నారులకు సంప్రదాయ ఔషదాల పట్ల అవగాహనను కల్పించాలన్నారు. టీ హబ్ పరీక్షా కేంద్రంలో ఫలితాలు సత్వరమే వచ్చేలా రూట్‌మ్యాప్‌ను రూపొందించి వైద్యాధికారులకు ఇవ్వాలన్నారు. ఎన్సీడీ స్క్రీనింగ్‌ను 100శాతం చేయాలని, గర్భవతుల నమోదుకు అర్బన్‌లో ఆర్‌పీ మహిళా సమాఖ్య, మెప్మా, ఏపీఎం, ఆర్‌పీఎస్‌తో సమన్వయ సమావేశాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి భాస్కర్‌నాయక్, ప్రోగ్రాం అధికారి డా.బాలాజీ, వైద్యులు మధువరన్, రాకేశ్, స్పందన, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# వజ్రాల కోసం గుడిమెట్లకు తరలి వెళ్తున్న నేలకొండపల్లి వాసులు

**-ఒక మహిళకు రూ.3లక్షలు విలువ చేసే వజ్రం లభ్యం**

**-ఇంటలిజెన్స్, స్పెషల్‌బ్రాంచ్, స్థానిక పోలీసులు ఎంక్వయిరీ**

నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్తః



ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా గుడిమెట్ల గ్రామం వద్ద వజ్రాల వేటకు వెళ్ళిన నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఒక మహిళకు రూ.3లక్షలు విలువైన వజ్రం లభించిందని విస్తృతంగా ప్రచారం జరగడంతో నేలకొండపల్లి, ఇతర పరసర గ్రామాల ప్రజలు వజ్రాల వేట కోసం గుంపులు, గుంపులుగా తరలి వెళ్తున్నారు. ఈ దొరికిన వజ్రాన్ని సదరు మహిళ మద్యవర్తుల ద్వారా జగ్గయ్యపేటలోని ఒక బంగారు దుకాణం యజమానికి అమ్మినట్లు ప్రచారం సాగుతోంది. గత మూడు, నాలుగు రోజులుగా ఈ వజ్రాల వేట కోసం వెళ్తున్న వారి సంఖ్య రోజు, రోజుకు పెరిగిపోతోంది. డిసిఎం వ్యాన్‌లు, ఆటోలలో భోజన క్యారేజీలను వెంట తీసుకుని వజ్రాల వేట సాగించేందుకు అవసరమైన పనిముట్లను తీసుకుని తరలి వెళ్తున్నారు. ఈ క్రమంలో నేలకొండపల్లి గ్రామంకు చెందిన మహిళకు ఇటీవల లభించిన విలువైన వజ్రం విషయమై ఇంటలీజెన్స్, స్పెషల్‌బ్రాంచ్ పోలీసులతో పాటు, నేలకొండపల్లి పోలీసులు సైతం ఎంక్వరీ చేయడం గమనార్హం. ఈ వజ్రాల వేట చూసేందుకు కొందరు, వజ్రాల వేట సాగించేందుకు మరి కొందరు 'ప్రముఖులు' కూడా తరలివెళ్తుండటంచర్చనీయంగా మారింది. మొత్తం మీద ఈ వజ్రాల వేట కారణంగా కొందరు చిరువ్యాపారులు సైతం తాము చేస్తున్న వ్యాపారాలను మూసి వేసి వజ్రాల వేట కోసం వెళ్తుండటం విశేషం.

# గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**-ఐటిడీఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

దమ్మక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్ ఆదివాసీ గిరిజన మహిళలు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ద్వారా స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకుంటున్న మహిళలు, గృహ అవసరాలకు వస్తువులు తయారు చేసుకోవడానికి సొంతంగా ముడి సరుకులు కొనుగోలు చేసి వాటిని బయట మార్కెటింగ్ చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలనిఐటిడిఏ ప్రాజెక్టు బీ.రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా సబ్బులు, షాంపూలు తయారు చేసే కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. షాంపులకు సబ్బులకు వాడుతున్న ముడి పదార్థాల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. సబ్బులు, షాంపూలు తయారు చేసి బయట మార్కెటింగ్ చేసుకోవడమే కాక ఆశ్రమ పాఠశాలలకు, గురుకులాలకు వసతి గృహాలు సరఫరా చేసే విధంగా చూడాలని, సభ్యులకు షాంపులతో వాడే ప్రతి ముడి సరుకులు తక్కువ రేట్‌లో మీరే కొనుగోలు చేసి ఆర్థికంగా లాభాలు గడించాలని అన్నారు. మధ్యవర్తులను ఎవరిని నమ్మకుండాసొంతంగా అనుభవజ్ఞులైన మహిళలు బయట మార్కెటింగ్ చేయడానికి వెసులుబాటు కల్పించుకోవాలని అన్నారు. త్వరలో ఒంటికి వాడే షాంపూలు సబ్బులే కాక బట్టలకు సంబంధించిన సబ్బులు కూడా తయారు చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించు కోవాలని అనంతరం లక్ష్మీ గణపతి మహిళా ట్రైబల్ జాయింట్ లయబిలిటీ గ్రూప్ న్యూట్రిమిక్స్ డ్రైమిక్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించి న్యూట్రిమిక్స్ ఏ విధంగా తయారు చేయాలో మహిళలను అడిగి తెలుసుకుని రక్తహీనత ఉన్న చిన్నారులకు బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలకు ఇక్కడ తయారు చేసే పౌష్టికరమైన న్యూట్రిషన్ ఫుడ్‌ను బయటకు మార్కెటింగ్ చేసుకోవడమే గాక అంగన్‌వాడీ సెంటర్లకు పాఠశాలలకు తప్పనిసరిగా అందించడానికి కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని తనకు అందించాలని మ హిళలకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఇం చార్జియన్ ఓఏడీ అగ్రికల్చర్ భాస్కర్, డీఎం జీసీసీ దావీద్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుఆమర్, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, రా మ్‌కుమార్, బే బీరాణి, వి జయలక్ష్మి త దితరులు పాల్గొ న్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థల పరిశీలన

**-ప్రతిపాదిత స్థలంపై ఆదనపు కలెక్టర్ సూచనలు**



మధిర, ఆగస్టు27ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేయతలపెట్టిన ఇంట ిగ్రేటెడ్(ఇంటర్నేషనల్‌స్థాయి) స్కూల్ ఏర్పాట్లలో బాగంగా పైలట్ ప్రాజెక్టుగా డిప్యూటీ సిఎం మల్లుభట్టివిక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన స్కూల్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాల, డిగ్రీ కళాశాలల ప్రాంతంలో ఉన్న ఐదు ఎకరాల భూమిని స్కూల్ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. ఈప్రతి పాదిత స్థలంకు సంబందించి ఇప్పటికే ఆర్టిటెక్చర్ పరిశీలన చేయగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరోమారు ఆదనపు కలెక్టర్ స్థలాన్ని పరిశీలించారు. ఈప్రాంతంలో ఇప్ప టికే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మత్తులతో పాటు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకుగాను డిప్యూటీ సిఎం నిధులను కేటాయించడం జరిగింది. దీంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు జూనియర్,డిగ్రీ కళాశాలల కేంద్రంగా ఈప్రాంతంలో అభివృద్ధి చేయ నున్నట్లు తెలిపారు. డిగ్రీ, జూనియర్ కళాశాలకు ఇప్పట వరకు ఉన్న 15ఎకరాల స్థలంలో బా గంగా ఉన్న క్రీడామైదానాన్ని ఈ వి ద్యా సంస్థలన్నింటికి వినియో గపడేలా చర్యలు తీసుకోనున్నారు. ఇదిలా ఉం డగా మధిరలో జెఎన్‌టియు పరిధిలో ఇంజనీరింగ్ కళాశాలను కూడా ఏర్పా టుచేసేందుకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రతిపా దనల యోచలన చేస్తున్నట్లు సమా చారం. మధిరను ఎడ్యూకేషన్ హబ్‌గా చేయా లన్న ఆ యన హామీ మేరకు త్వరలోనే రూ పకల్పన జరుగుతుందని తెలుస్తోంది.


## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

**అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత**

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,

భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364